
PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 365 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 28 డిసెంబర్ 2025

నేడు అయోధ్యకు సిఎం చంద్రబాబు



2లో

దళితుల భూమిని దౌర్జన్యంగా లాక్కుంటారా..?



2లో

# నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు

ఆపరేషన్ కవచ్, డ్రోన్ల వినియోగంలో ముందున్నాం
హైదరాబాద్‌కు నేరస్థులు రవాలంటే భయపడాలి
కఠినంగా వ్యవహరిస్తూ గట్టి చర్యలు తీసుకుంటున్నాం
గతేడాది కాలంలో నగరంలో తగ్గిన నేరాల సంఖ్య
న్యూ ఇయర్ వేడుకల్లో అప్రమత్తంగా ఉండాల్సిందే
వార్షిక నివేదిక విడుదల సందర్భంగా కమిషనర్



**హైదరాబాద్,డిసెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించామని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ అన్నారు. ఆపరేషన్ కవచ్, డ్రోన్ల వినియోగంలో ముందున్నట్లు తెలిపారు. తెలంగాణలో అడుగుపెట్టేందుకు ఇతర రాష్ట్రాల నేరగాళ్లు భయపడుతున్నారని చెప్పారు. 2025 వార్షిక నేర నివేదికను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నాం. ఈ ఏడాది హైదరాబాద్ నగరంలో నేరాలు 15 శాతం తగ్గాయి. సైబర్ నేరాలు 8 శాతం, మహిళలపై నేరాలు 6 శాతం తగ్గాయి. పోక్సో కేసులు కూడా బాగా తగ్గాయి. గతేడాది అత్యాచార కేసులు 484 నమోదైతే ఈ ఏడాది 405 నమోదయ్యాయి. కిడ్నాప్ కేసులు మిగతా2లో...



# ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి తీవ్ర ముప్పు

● ఉపాధి హామీ పథకం రద్దుతో కోట్లాది పేదలకు నష్టం
● కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ,డిసెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని, ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శ లు గుప్పించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుతో కోట్లాది పేదలకు ఉపాధి కరువవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో ఖర్గే పలు కీలక అంశాలపై మాట్లాడారు. నరేగా రద్దును మహాత్మాగాంధీకి అవమానంగా, 'రైట్ టు వర్క్'పై మోదీ సర్కార్ క్రూర దాడిగా ఖర్గే అభివర్ణించారు. 'పేదల కడుపుపై తన్నిన మోదీ ప్రభుత్వం... పేదల కంటే కార్పొరేట్ల లాభాలే ముఖ్యం' అని ఖర్గే విమర్శించారు. జఖం హయాంలో అమలైన హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. మిగతా2లో...



## బంగ్లాదేశ్‌లో హిందువులను రక్షించాలి

- ప్రతి ఒక్కరూ ఇందుకోసం గళమెత్తాలి
- బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

**అమరావతి,డిసెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** బంగ్లాదేశ్‌లో హిందువులకు రక్షణ కల్పించాలని బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కోరారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దారుణాలపై ప్రతి ఒక్కరూ స్పందించాలన్నారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడిన మాధవ్..

మిగతా2లో...

## మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసుపై దర్యాప్తు

పరారీలో నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్



## పంచాయితీ ఎన్నికలు క్వార్టర్ మాత్రమే...

సెమి ఫైనల్ ఫైనల్ ఎన్నికలు ముందున్నయ్
పంచాయితీలకు మీ అబ్బ సొమ్ము ఇవ్వడం లేదు
రెండేళ్లలో గ్రామాలను పడావు పెట్టిన ఘనత రేవంత్‌ది
మళ్లీ కెసిఆర్ సిఎం కావాలన్నదే జనం మాట
ఒక్క భాషలో తిడితే..మూడు భాషల్లో తిడుతా
మహబూబాబాద్ సర్పంచ్‌ల సభలో కెటిఆర్ ఎదురుదాడి



**మహబూబాబాద్,డిసెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమేనని, సెమీ ఫైనల్, ఫైనల్ పోటీలు ముమ్ముందు ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా కూడా అద్భుత ఫలితాలు సాధించాలని సూచించారు. మహబూబాబాద్‌లో సర్పంచ్‌లో సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలె, కేసీఆర్ మళ్లీ సీఎం కావాలె' అన్నది మనందరి కోరిక, ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక అని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలే సెమీఫైనల్. ఆ తర్వాత 2028 అసెంబ్లీ ఎన్నికలు ఫైనల్ అన్నారు. ఈ అన్ని దశల్లో అద్భుత ఫలితాలు సాధిస్తూ ఫైనల్‌లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు.. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నదే మనందరి కోరిక. ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక. ఎందుకంటే పాడై పోయిన వ్యవసాయాన్ని బాగుచేసింది కేసీఆర్. రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్' అని గుర్తుచేశారు. 'ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం మిగతా2లో...

## డ్రగ్స్ కేసులో నిర్లక్ష్యం ఎందుకు?

- అకున్ సబర్వాల్‌ను తిరిగి నియమించండి
- మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌ను విచారించండి
- రాష్ట్రం తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం



**హైదరాబాద్,డిసెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ కేసులను తీవ్రంగా పరిగణించడంలేదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పండుగలు, నూతన సంవత్సర వేడుకల సమయంలోనే డ్రగ్స్ కేసుల నమోదుకు పరిమితమవుతు న్నారని ఆక్షేపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో జరిపిన 'డ్రగ్స్ కేసు' విచారణ నివేదికపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఈమేరకు డ్రగ్స్ కేసులపై బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పండుగల అప్పుడే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా? అని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో నాటి డ్రగ్స్ కేసు మిగతా2లో...



## జర్నలిస్టుల అక్రమ అరెస్టులు ఆపాలి

వారిని వెంటనే విడుదల చేయాలి: హరీశ్ రావు

**హైదరాబాద్,డిసెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ పార్టీ తరపున మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. డెస్క్ జర్నలిస్ట్‌ల న్యాయమైన పోరాటానికి తమ పార్టీ అండగా ఉంటుందని

మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన చలి

● పడిపోతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు ● అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



**హైదరాబాద్,డిసెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత రోజు రోజుకూ ప ఎరుగుతోంది. రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. దీంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిం చారు. గత పదేళ్లలో ఎక్కువ రోజులు తీవ్రమైన చలి కమ్ముకు న్నది ఈసారి శీతాకాలంలోనే అని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దాదాపు నెల రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు బాగా తక్కువగా నమోదవుతు న్నాయి. ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఆరేడు డిగ్రీలకు పడిపోతున్నాయి. హైదరాబాద్‌లోనూ ఈసారి చలి తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. ఇంట్లో వెచ్చగా, బయట చలిగా ఉంటే...

మిగతా2లో...

# మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసుపై దర్యాప్తు

**హైదరాబాద్,డిసెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది. మాసాబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసులో ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్ పరారీలో ఉన్నాడు. అతడి కోసం ఈగల్ టీమ్, పోలీసులు గాలిస్తున్నారు. ఈ కేసులో ఈ నెల 17న ట్రూప్ బజార్‌కు చెందిన నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్వి ని అరెస్టు చేశారు. వారిని విచారించగా అమన్‌ప్రీత్ పేరు బయటకు వచ్చింది. ఈ ఇద్దరు వ్యాపారుల నుంచి అతడు డ్రగ్స్ కొన్నట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. ఇద్దరు వ్యాపారుల నుంచి 43 గ్రాముల కొకైన్, ఎండీఎంఏ స్వాధీనం చేసుకుంది. గతేడాది కూడా అమన్‌ప్రీత్ సైబరాబాద్ పోలీసులకు పట్టుబడ్డాడు. మరోవైపు నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్వికి మరో నలుగురు వ్యక్తులు డ్రగ్స్ సరఫరా చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈకేసులో నిందితుడు ప్రముఖ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ పరారీలో ఉన్నాడు. హీరోయిన్ సోదరుడి కోసం ఈగల్ టీం, మాసబ్ ట్యాంక్ పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. ట్రూప్ బజార్‌కు చెందిన నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్విల అరెస్టుతో నటి సోదరుడు పేరు బయటకు వచ్చిన విషయం తెలిసిందే. పట్టుబడ్డ ఇద్దరు వ్యాపారులకు నలుగురు రెగ్యులర్ కస్టమర్లు సప్లై చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇద్దరు వ్యాపారవేత్తల నుంచి నటి సోదరుడు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు బయటపడింది. వ్యాపారవేత్తల నుంచి 43 గ్రాముల కొకైన్, ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే టాలీవుడ్, బాలీవుడ్‌లో మంచి గుర్తింపు ఉన్న ప్రముఖ నటి సోదరుడి కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. కాగా.. న్యూఇయర్ వేడుకల సందర్భంగా ఈగల్ టీం హైదరాబాద్ వ్యాప్తంగా దృష్టి సారించింది. డ్రగ్స్ నివారణకు ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఇటీవల డిసెంబర్ 19న మాసబ్ ట్యాంక్ వద్ద ట్రూప్‌బజార్‌కు చెందిన ఇద్దరు వ్యాపారులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు తరచుగా డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అతని కోసం పోలీసులు వెతుకుతున్నారు. కాగా.. గత సంవత్సరం కూడా డ్రగ్స్ కేసులో సైబరాబాద్ పోలీసులకు నటి సోదరుడు పట్టుబడిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా మరోసారి డ్రగ్స్ వ్యవహారంలో ఇరుక్కోవడం సంచలనంగా మారింది.

# డ్రగ్స్ కేసులో నిర్లక్ష్యం ఎందుకు?

(మొదటి పేజీ తరువాయి)

విచారణ ఏమైంది..? అని నిలదీశారు. అనేకమంది సెలబ్రిటీల పేర్లు బయటకు వచ్చాయి కదా..? ఏం చేశారని ప్రశ్నించారు. తమతోపాటు కేసీఆర్ కుటుంబ సభ్యులు కూడా డ్రగ్స్ తీసుకున్నారని.. గతంలో నిందితులు వాంగ్మూలం ఇచ్చారు కదా అని గుర్తుచేశారు. శనివారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు బండి సంజయ్. నిందితుల వాంగ్మూలం ఆడియో, వీడియో రికార్డు చేశారని తెలిపారు. తమ కుటుంబ సభ్యుల భవిష్యత్ నాశనమవుతుందనే భయంతోనే.. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఈ కేసు నీరుగార్చారని ఆరోపించారు. అకున్ సబర్వాల్‌ను డ్రగ్స్ కేసు నుంచి ఎందుకు తప్పించారని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, వీడియో స్టేట్‌మెంట్స్‌ను నాటి సీఎస్ సోమేశ్‌కుమార్ స్వాధీనం చేసుకున్నారని ప్రస్తావించారు. గతంలో సేకరించిన ఆధారాలు ఏమయ్యాయని నిలదీశారు. ఈ విషయంలో సోమేశ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలని అన్నారు. డ్రగ్స్ కేసులో ఈగల్ టీమ్ లీగల్‌గా విధులు నిర్వహిస్తోందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈగల్ టీమ్‌లో కొంతమంది డ్రగ్ పెడ్లర్లతో రాజీపడుతున్నారని ఆరోపణలు చేశారు. అకున్ సబర్వాల్‌కి తిరిగి డ్రగ్స్ కేసు బాధ్యతలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. నాటి డ్రగ్స్ కేసులో అనేక మంది బడా వ్యక్తులు, సినీ ప్రముఖులు ఉన్నారు. పట్టుబడిన వాళ్లను అకున్ సబర్వాల్ టీం నాడు విచారణ చేస్తే.. ఆ వాంగ్మూలంతో కూడిన ఆడియో, వీడియో రికార్డులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. అదే సమయంలో ఆ కేసుపై అకున్ సబర్వాల్ టీం రూపొందించిన నివేదిక, రికార్డు చేసిన ఆడియో, వీడియో, స్టేట్ మెంట్లన్నింటినీ నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారు. ఆ తరువాత డ్రగ్స్ కేసును పూర్తిగా నీరుగార్చారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, ఆడియో, వీడియో రికార్డులు, స్టేట్ మెంట్లను సోమేశ్ కుమార్ తదుపరి విచారణ టీమ్‌కు అప్పగించలేదు.. వాటిని కోర్టుకు స్వాధీనం చేయలేదు.కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా డ్రగ్స్ నిర్మూలనపై చిత్తశుద్ధి ఉంటే సీఎం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఈగల్ టీమ్ వెంటనే రంగంలోకి దిగి సోమేశ్ కుమార్‌ను విచారించాలని అన్నారు. ఈగల్ టీమ్‌లో సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, ఒకరిద్దరు మాత్రం డ్రగ్స్ పెడ్లర్లతో రాజీపడుతున్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్న డ్రగ్స్ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలంటే.. అకున్ సబర్వాల్ వంటి సమర్థులైన అధికారులకు తిరిగి 'డ్రగ్స్ కేసు' విచారణ బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన చలి

(మొదటి పేజీ తరువాయి)

ఆ తర్వాత ఇంట్లో చలి వేస్తోంది, బయటికెళితే మాత్రం కాస్త ఉపశమనం అనిపిస్తోంది. శీతల గాలులు, మన ఇళ్ల గోడలే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. ఉత్తర వాయవ్య దిశ నుంచి వీస్తున్న శీతల గాలులతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు బాగా పడిపోయాయి. దీనితో ఇళ్ల కాంక్రీటు గోడలు, శ్లాబులు రాత్రంతా చల్లబడి చలి పెరుగుతోంది. ఇళ్ల గోడలు, శ్లాబ్ నుంచి రోజంతా చల్లదనం వెలువడుతోంది. దీనితో ఇంట్లో చలివేస్తోంది. పై అంతస్తు, ఆపైన ఉండే వారికి శీతలగాలుల ప్రభావంతో మరింత ఎక్కువగా చలి ఉంటోంది. మరోవైపు ఆకాశంలో మేఘాలు లేకపోవడంతో, గాలిలో తేమశాతం తక్కువగా ఉంటుండటంతో సూర్యకిరణాలు నేరుగా దూసుకొస్తున్నాయి. సూర్యాస్తమయం వరకు ఈ ప్రభావం ఉంటోంది. తర్వాత మళ్లీ బయట చలిపెరుగుతోంది. ఇళ్లలో వెచ్చగా ఉంటోంది. హెచ్‌సీయూ, పటాన్‌చెరు, గచ్చిబౌలి, రాజేంద్రనగర్ వంటి శివారు ప్రాంతాల్లో 6–8 డిగ్రీల మధ్య కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.తెలంగాణలో జనవరి రెండో వారం నుంచి కనిష్ఠ ఉష్ణోగ్రతలు 13 డిగ్రీలు, ఆపైన నమోదవుతాయని వాతావరణ వివరాలు, ముందస్తు అంచనాలు అందించే 'స్కైమెట్ ' వెబ్‌సైట్ అంచనా వేసింది. మరో వాతావరణ వెబ్‌సైట్ ఆక్యువెదర్.. జనవరి తొలివారం తర్వాత చలి నుంచి ఉపశమనం ఉంటుందని, నెలాఖరుకల్లా కనిష్ఠ ఉష్ణోగ్రతలు 18–19 మధ్యకు చేరుతాయని పేర్కొంది. ఈనెల 31వరకు తీవ్రమైన చలి పరిస్థితులు కొనసాగుతాయని.. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మరో 3–4 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ నిపుణులంతా చెబుతున్నారు. సాధారణంగా 12 డిగ్రీలకుపైన ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు కాంక్రీటు గోడలు, శ్లాబులు ఆ చల్లదనానికి పెద్దగా ప్రభావితం కావు. అంతకన్నా ఎంత తగ్గుతూ పోతే.. అంతగా చల్లబడి, 'ప్రభావం అంతగా పెరుగుతుంది. రాత్రి ఉష్ణోగ్రతలు 8, 9 డిగ్రీలకు తగ్గిపోతే... గోడలు, శ్లాబు నుంచి తర్వాతి రోజంతా చల్లదనం వెలువడుతూనే ఉంటుంది. దానితో బయటికంటే ఇంట్లో చలి ఎక్కువగా ఉంటుంది. ఈ ఏడాది వానలు ఎక్కువగా కురవడం, ఉత్తర వాయవ్య దిశ నుంచి వీస్తున్న శీతల గాలులతో కనిష్ఠ ఉష్ణోగ్రతలు బాగా పడిపోయాయి.

# పంచాయితీ ఎన్నికలు క్వార్టర్ మాత్రమే...

(మొదటి పేజీ తరువాయి)

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పేరుతో లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది కేసీఆర్. వ్యవసాయం కోసం 24 గంటల కరెంటు ఇచ్చింది కేసీఆర్. వెనుకబడ్డ మహబూబాబాద్‌ను జిల్లా కేంద్రం చేసింది కేసీఆర్. మహబూబాబాద్‌లో ఒక మెడికల్ కాలేజీని, ఒక నర్సింగ్ కాలేజీని, ఒక సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌ను పెట్టింది కేసీఆర్. అందుకే మల్లొక్కసారి కేసీఆర్ అధికారంలోకి రావాలె అంటున్న' అని కేటీఆర్ చెప్పారు.గ్రామ పంచాయతీలకు ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులు ఎవని అత్త సొమ్ము కాదని కేటీఆర్ అన్నారు. మీ పంచాయతీకి నిధులు ఇవ్వం అని బెదిరిస్తారని, ఆ నిధులు ఎవని అబ్బ సొత్తో, అత్త సొమ్మో కాదని వ్యాఖ్యానించారు. మహబూబాబాద్‌లో మనం ఎన్ని పంచాయతీలు గెలిచినం అన్నది లెక్కగాదు. మనం నూట ముప్పయో.. నూటా నలభయో గెలిచినం. వాళ్లు తొండిచేసి మనం గెలిచిన మరో పదో, ఇరవయో పంచాయతీలను లాక్కున్నరు. అయినా మనం బాధపడేది లేదు. భయపడేది లేదు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచి వచ్చిన సర్పంచ్ సోదరులారా.. ఇప్పుడు మీ మీద ఒత్తిడి ఉంటది. మీ ఎమ్మెల్యే మీకు నిధులు ఇయ్యనంటడు. మీకు ఇందిరమ్మ ఇళ్లు ఇయ్యనంటడు. మిమ్మల్ని ఇబ్బంది పెడుతడు. కానీ నేను ఒక్కటే చెబుతున్నా.. మీమీ గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఎవరి అబ్బ సొత్తో, ఎవరి అత్త సొమ్మో కాదు. అది ప్రభుత్వ సొమ్ము' అని చెప్పారు. గ్రామంలో మీదే పవర్. పంచాయతీకి వచ్చే నిధులను ఏ ఎమ్మెల్యే, ఏ ఎంపీ అడ్డుకోలేదు. అడ్డుకునే ప్రయత్నం చేసినా అది చెల్లదని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక రెండేళ్లలో పల్లెలు మాసిపోయినయ్. ట్యాంకర్లల్ల నీళ్లు పోసేటోడు లేడు. ట్రాక్టర్లలో డీజిల్ పోసెటోడు లేడు. కరెంటు బుగ్గపోతే పెట్టించేటోడు లేడు. పారిశుద్ధ్యం కూడా సక్కగ లేదు. అందుకే నేను బీఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచ్‌లను కోరుతున్నా. మీ పని తీరు ఈ ముఖ్యమంత్రికి, మంత్రులకు సిగ్గొచ్చే విధంగా ఉండాలన్నారు. బీఆర్ఎస్ నేతలు గెలిచిన 4 వేల ఊళ్లు కళకళలాడు తున్నయ్.. మిగతా ఊళ్లు వెలవెలబోతున్నయ్' అనే చెప్పుకునే విధంగా మీరు పనులు చేయాలని, మిమ్మల్ని చూసి కాంగ్రెస్ నాయకులకు సిగ్గు రావాలని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇచ్చే బాపతు కాదని, అవసరమైతే మీ మెడల పుస్తెల తాడు ఎత్తుకపోయే రకమని కేటీఆర్ విమర్శించారు. అడ్డిమార్ గుడ్డిదెబ్బల సీఎం అయిన రేవంత్‌రెడ్డి సంతోషంగా ఉండక.. పొద్దున లేస్తే కేసీఆర్‌ను తిట్టుడు, ఏడ్సుడు తప్ప ఇంకో పని చేస్తలేడని ఎద్దేవా చేశారు. కొన్ని రోజులు ఫోన్ ట్యాపింగ్ అంటడు. కొన్ని రోజులు ఫార్ములా–ఇ అంటడు. ఎనకటికి ఎవడో ముఖం బాగలేక అద్దం పగులగొట్టుకున్నడట. రేవంత్‌రెడ్డి తీరు గూడా గట్లనే ఉన్నది. తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది.. 'కట్టిన ఇళ్లు, పెట్టిన పొయ్యి' లెక్క చేతుల పెడితే ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నడు' అని కేటీఆర్ మండిపడ్డారు. 'ఆడబిడ్డలకు ఇస్తనన్న నెలకు రూ.2,500 సంగతి ఏమైందంటే.. నీ గుడ్లు పీకి గోటీలు ఆడుత అంటడు. రైతులకు ఇస్తనన్న రూ.15 వేల రైతుబంధు ఏమైందంటే.. నీ పేగులు తీసి మెడల ఏసుకుంట అంటడు. ఇసుంటి మాటలే తప్ప, పని చేసుడు చేతగాదు. అత్తకు రూ.4 వేలు అంటివి, కోడలికి రూ.2 వేలు అంటివి. నిరుద్యోగులకు రూ.4 వేల నిరుద్యోగ భృతి అంటివి. తులం బంగారం అంటివి. నీ బొంద అంటివి. ఏడబాయె ఇయ్యన్నీ' అని దుమ్మెత్తి పోశారు.పాలిచ్చే బర్రెను అమ్మి, తన్నే దున్నపోతును తెచ్చుకున్నం' అని బాధపడుతున్నరు. ఇప్పటికైనా గుర్తుపెట్టుకోండి. కేసీఆర్ ఎవరికి బీఫామ్ ఇస్తే వాళ్లనే గెలిపించండి. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ బీఫామ్ ఇచ్చిన నేతలనే గెలిపించాలె. ఎందుకంటే మీరంతా ఒక్కటే గుర్తుపెట్టుకోవాలని చెప్పారు.

## జర్నలిస్టుల అక్రమ అరెస్టులు ఆపాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన తెలిపారు. 'జీవో 252 సవరణను డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేస్తున్న జర్నలిస్ట్‌లను అక్రమ అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నాం. స్తున్నాం. జర్నలిస్టులకు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 26,000 అక్రిడిటేషన్ కార్డు లు ఇచ్చారు. రిపోర్టింగ్ జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు అనే భేదం లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చారు కేసీఆర్. కానీ, రేవంత్ రెడ్డి అక్రిడిటేషన్ కార్డులను 10 వేలకు తగ్గిస్తామని చెప్పడం దుర్మార్గం. డెస్క్ జర్నలిస్ట్‌లకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. సోషల్ మీడియా, యూట్యూబ్ జర్నలిస్టులను టెర్రరిస్టులుగా పోల్చడం దారుణం. జర్నలిస్టుల పోరాటానికి బీఆర్ఎస్ పూర్తిగా మద్దతు తెలుపుతుంది. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో జర్నలిస్టుల తరఫున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం' అని ఎమ్మెల్యే వెల్లడించారు.

## పశుసంవర్ధక రంగ అభివద్ధికి పెద్దపీట: మంత్రి

**జగిత్యాల,డిసెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక రంగ అభివద్ధికి పెద్దపీట వేస్తోందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. పాడి రైతులకు అండగా నిలిచిందన్నారు. శనివారం నక్కలపేటలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో నట్టల నివారణకు ప్రభుత్వం రూ.4,43,70,974 ఖర్చు చేస్తుందన్నారు. వ్యాధులు తగ్గి జీవాల మరణాలు అదుపులో ఉంటాయన్నారు. రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో పశుపోషకుల సంక్షేమం కోసం మరిన్ని పథకాలు అమలు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. వ్యవసాయానికి అనుబంధంగా పాడి, గొర్రెల పెంపకం చేపట్టాలన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని అన్నారు.

# ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి తీవ్ర ముప్పు

(మొదటి పేజీ తరువాయి)

2006లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైన ఈ పథకం గ్రామీణ భారత ముఖచిత్రాన్ని మార్చిందని, దళితులు, ఆదివాసీలు, మహిళలకు భరోసా ఇచ్చిందని, పేదరికం నుంచి బయటపడ్డ తరాన్ని సృష్టించిందని ఖర్గే చెప్పుకొచ్చారు. ఎలాంటి అధ్యయనం లేకుండా రద్దు చేశారని మండిపడ్డారు. మూడు నల్ల వ్యవసాయ చట్టాల తరహాలోనేనని, రైతు ఉద్యమంలా దేశవ్యాప్త పోరాటం అవసరమని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. ఓఉఔఖీఇఉంపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సభ్యులకు ఖర్గే సూచించారు.కాంగ్రెస్ 'సంస్థా సృజన అభియాన్'ను కొనసాగిస్తామని ఖర్గే తెలిపారు. 500 జిల్లాల్లో జిల్లా అధ్యక్షుల నియామకం పూర్తయిందని, బూత్ స్థాయి వరకూ పార్టీని బలోపేతం చేస్తున్నామని ఖర్గే చెప్పారు. 2026 ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధమని ఆయన ప్రకటించారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులను రక్షించాలి

(మొదటి పేజీ తరువాయి)

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దురాగతాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి రాజకీయ పార్టీ బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలను నిశితంగా గమనించి.. పొరుగు దేశంలో హిందువుల రక్షణ కోసం గళం విప్పాలని కోరారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మూక దాడులను, హత్యలను సినీ ప్రముఖులు ఖండిస్తున్నారని మాధవ్ పేర్కొన్నారు. హీరోయిన్లు జాన్వీపూర్, కాజల్ అగర్వాల్, సీనియర్ నటి, మాజీ ఎంపీ జయప్రద చేసిన పోస్టులు కొంత ఊరట నిస్తున్నాయన్నారు. భారత విదేశాంగశాఖ బంగ్లాదేశ్‌పై ఘాటు గానే స్పందించిందన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులకు రక్షణ కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు మాధవ్.

# నేడు అయోధ్యకు సిఎం చంద్రబాబు

**అమరావతి,డిసెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివార) షెడ్యూల్ బిజీ బిజీగా ఉండనుంది. హైదరాబాద్ నుంచి ఉత్తరప్రదేశ్‌కు ముఖ్యమంత్రి వెళ్లనున్నారు. అయోధ్య రామ జన్మభూమిలోని శ్రీ రాముడు దర్శనం చేసుకోనున్నారు. మూడు గంటల పాటు అయోధ్యలో శ్రీ రాముని సన్నిధానంలో ఉండనున్నారు. సాయంత్రం ఐదు గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకోనున్నారు.సీఎం కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. మరోవైపు.. ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబం విదేశీ పర్యటనకు వెళ్లనుంది. ఈ నెల 30వ తేదీ ఉదయం విదేశాలకు సీఎం కుటుంబం బయలుదేరనుంది. తిరిగి జనవరి నాలుగో తేదీన రానున్నారు. వ్యక్తిగత పర్యటన కోసం సీఎం చంద్రబాబు విదేశాలకు వెళ్తున్నట్లు సమాచారం.

# దళితుల భూమిని దౌర్జన్యంగా లాక్కుంటారా..?

- దుందిబీ నదిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల ఇసుకదోపిడీ
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**నాగర్ కర్నూల్,డిసెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** మెడికల్ కాలేజీకి 40 ఎకరాల దళితుల భూములను దౌర్జన్యంగా లాక్కున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టర్లకు అడ్వాన్స్‌డ్ కల్చర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకువచ్చారని ఆక్షేపించారు. దుందిబీ నదిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పోటాపోటీగా ఇసుక దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు చేశారు. ఈమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిది డైవర్షన్, కరప్షన్ పాలన అని విమర్శలు చేశారు. శనివారం నాగర్ కర్నూలు జిల్లాలోజాగృతి జనం బాటలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత. అభివృద్ధి అవకాశాలు అందరికీ సమానంగా రావాలని సూచించారు. సామాజిక తెలంగాణ సాధనకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరాన్ని పరుగులు పెట్టించినట్లుగా పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. నల్ల మట్టి తీసేందుకు రైతుల వద్ద తీసుకున్న900 ఎకరాల భూమిని వారికి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో డిండి ప్రాజెక్ట్‌కి నీటిని తరలించలేదని.. ప్రభుత్వం మారిన కూడా ఇంకా సర్వేలే జరుగుతున్నాయని కవిత విమర్శించారు.

# నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

గతేడాది 324 నమోదైతే ఈ ఏడాది 166 అయ్యాయి. ప్రాపర్టీ వివాద కేసులు 64 శాతం మేర తగ్గాయి. నేరాల్లో శిక్షలు పడిన కేసుల సంఖ్య కూడా బాగా పెరిగింది. రోడ్డు ప్రమాదాల సంఖ్య 3,058 నుంచి 2,678కి తగ్గిందని వివరించారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సమర్థంగా పనిచేస్తోంది. నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించాం. డ్రగ్స్ ఫ్రీ సొసైటీ కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. మాదకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని టీమ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది జోనల్ వారీగా నార్కోటిక్ టీమ్‌లు ఏర్పాటు చేస్తాం. న్యూ ఇయర్ వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలి. బహిరంగ వేడుకలు నిర్వహించాలని సూచిస్తున్నాం. మద్యం తాగిన వారు బయటకు రావొద్దని హెచ్చరిస్తున్నాం. కుటుంబ సభ్యులతో ఇళ్లలోనే వేడుకలు చేసుకుంటే మంచిది. రాష్ అండ్ డేంజరస్ డ్రైవింగ్ కట్టడికి మరిన్ని చర్యలు చేపడతాం అని సజ్జనార్ తెలిపారు. చట్టాన్ని ఎవరూ చేతిలోకి తీసుకోకూడదని.. చట్టాన్ని ఎవరు ఉపేక్షించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ హెచ్చరించారు. హైదరాబాద్ పోలీసులు చాలా గట్టిగా యాక్షన్ తీసుకుంటారున్నారు. పెట్రోలింగ్ మెరుగుగా చేయడం, నిఘా పెంచడంతో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టిందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే గ్యాంగులు కూడా తెలంగాణలోకి రావాలంటే భయపడుతున్నారు.. నగరంలో ఎక్కడ దొంగతనం చేసిన పట్టు పడతామన్న భయం ఇతర రాష్ట్రాల్లో దొంగల్లో ఉంది.. అందుకే చాలామంది నేరస్తులు నగరానికి రావాలంటే భయపడుతున్నారు.. ఈ క్రమంలో కమిషనర్ సజ్జనార్ వార్షిక నివేదికను విడుదల చేశారు. హైదరాబాదులో నేరాల సంఖ్య 15శాతం తగ్గినట్లు వెల్లడించారు. మహిళల పై నేరాలు, ఫోక్సో కేసుల సంఖ్య పెరిగాయని తెలిపారు. ఈ ఏడాది 30,690 ఎఫ్ఐఆర్ లు నమోదు కాగా గతేడాది 35944 ఎఫ్ఐఆర్ లు నమోదు అయ్యాయని వెల్లడించారు. న్యూ ఇయర్ సందర్భంగా 126 ప్రత్యేక టీం లు పనిచేయబోతున్నాయని సజ్జనార్ వెల్లడించారు. న్యూ ఇయర్ రోజు తాగి వాహనాలు నడపొద్దని కోరుతున్నాము.. హైదరాబాద్ వాసులు పోలీసులకు అన్ని విధాలుగా సహకరిస్తున్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా సహకరించాలని సీపీ కోరారు.డేంజరస్ డ్రైవింగ్ పై 5518 మంది పై కేసు నమోదు చేసి చార్జిషీట్లు దాఖలు చేశాము.. రాబోయే రోజుల్లో మెరుగైన పోలీసింగ్ చేయడానికి కసరత్తు చేస్తున్నాము.. ఈ ఏడాది మాదిరిగానే 2026 ఏడాదిలో హైదరాబాద్ వాసులందరూ కూడా పూర్తిస్థాయిలో సహకరించాలని కోరుతున్నాము.. రోడ్డు ఎ హెడ్ అని వచ్చే ఏడాదికి ప్రత్యేక కార్యాచరణ పెట్టుకున్నాము.. సైబర్ క్రైమ్ ద్వారా ఈ ఏడాది 251.14 కోట్లు కొల్లగొట్టారు.. 30 కోట్లు రికవరీ చేశాం.. హైదరాబాద్ లో ఆహార పదార్థాల కల్తీ ఎక్కువగా మారింది.. ఎక్కడ అసలైందో ఏది నకలీయో తెలియని పరిస్థితి చోటు చేసుకుంది ఇందుకోసం ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేశాము.. తెలంగాణ పోలీస్ నెంబర్ వన్ పోలీసు, దేశంలోనే నెంబర్ వన్ పోలీస్ గా మంచి పేరుగాంచింది. ఆర్థిక సంబంధాలే మానవ సంబంధాలు కావు భార్యాభర్తలు ఇష్టముంటే ఒకరికొకరు కలిసి ఉండాలి లేదా విడిపోవాలి అంతేగాని ఒకరినొకరు చంపుకోవడం కరెక్ట్ కాదని సీపీ సజ్జనార్ తెలిపారు.

# నూకల రామచంద్రారెడ్డి సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి: ఎంపీ పోరిక బలరాం నాయక్

**మహబూబాబాద్, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** మాజీ మంత్రి స్వర్గీయ నూకల రామచంద్రారెడ్డి సేవలు ఎప్పటికీ మరువలేనివని, ఆయన జీవితం నేటి తరానికి ఒక దిక్సూచి అని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నూకల రామచంద్రారెడ్డి స్మారక విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి హాజరుకాగా, ఎంపీ పోరిక బలరాం నాయక్ వారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెవెన్యూ శాఖా మంత్రిగా నూకల రామచంద్రారెడ్డి చేపట్టిన భూ సంస్కరణలు విప్లవాత్మకమైనవని కొనియాడారు.





ముఖ్యంగా గిరిజనులు, లంబాడీలను ఎస్టీ జాబితాలోకి చేర్చడంలో ఆయన పోషించిన కీలక పాత్ర చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందని అన్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ శ్రీ రామసహాయం రఘురాం రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ శ్రీ రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీలు శ్రీ బసవరాజ్ సారయ్య, శ్రీ తక్కెళ్లపల్లి రవీందర్, మహబూబాబాద్ ఎమ్మెల్యే శ్రీ మురళి నాయక్, మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ జెన్నారెడ్డి భరత్ చాంద్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఎస్పీ, కార్పొరేషన్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

---

# వరంగల్ కమిషనరేట్ పరిధిలో నియంత్రణలో నేరాలు

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**హన్మకొండ,డిసెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయడంతో నియంత్రణలో నేరాలు వున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. శనివారం భీమారం లోని శుభం కళ్యాణ వేదికలో వరంగల్ సిపి వరంగల్ పోలీస్ కమిషనరేట్ వార్షిక నివేదిక 2025 సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా శాంత భద్రతలకు సంబంధించి నివేదిక లోని వివరాలను వెల్లడిస్తూ గత ఏడాదితో పోలిస్తే 0.53 శాతం స్వల్పంగా నేరాల పెరిగిందని గత ఏడాది 14,412 కేసులు నమోదు కాగా ప్రస్తుత సంవత్సరం 2025లో 14,456 కేసులు నమోదు కావడం జరిగిందని నమోదు అయిన నేరాల్లో హత్య చేసిన దోపిడి కేసులు 4, దారి దోపిడీ 3, దోపిడిలు 16 కేసులు, దొంగతనాలు 355 కేసులు నమోదు కాబాడ్డాయి. హత్యలు 36, మాన భంగాలకు సంబంధించి గత ఏడాది 145 కేసులు నమోదు కాగా ప్రస్తుతం సంవత్సరంలో 132 కేసులు నమోదు కాబడ్డాయని వీటితో పాటు వరకట్న మరణాలు, డొమెస్టిక్ నేరాలు, తగ్గు ముఖం పట్టగా, పోక్సో కేసులు గత ఏడాది 364 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 405 కేసులు నమోదు కాబడ్డాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఎన్మహిళలపై నేరాలు తగ్గు ముఖం: గత ఏడాదితో పోలిస్తే 1504 కేసులు నమోదు కాగా, ప్రస్తుతం కేవలం 1453 కేసులు మాత్రమే నమోదు కావడం జరిగింది. దీనితో మొత్తం మీద 3.6 శాతం







మహిళలపై నేరాలు తగ్గు ముఖం పట్టాయని. రూ. 8కోట్ల 62లక్షల విలువైన మత్తు పదార్థాలు పట్టివేత: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈఏడాదిలో 195 కేసుల్లో మొత్తం 482మందిని అరెస్టు చేయడంతో పాటు వీరిని నుండి 8.62 కోట్ల విలువగల మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకోగా ఇందులో 1700 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, చోరీలకు సంబంధించి ఏడాదిలో మొత్తంలో దేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన 14 గ్యాంగ్ లకు సంబంధించి, 33 కేసులకు సంబంధించి 52 మంది నిందితులను అరెస్టు కాబడ్డారని, ముఖ్యంగా సిసిఎస్ విభాగం 84 చోరీ కేసుల్లో మొత్తం 79 లక్షల రూపాయల విలువ చోరీ సొత్తును పోలీసులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ట్రాఫిక్ కేసులకు సంబంధించి ఈ ఏడాది 1424 కేసుల్లో 430 మంది మృతి చెందగా, 1446 మంది తీవ్రంగా గాయపడ్డారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 34,282 కేసులు నమోదు కాగా ఇందులో 887 మంది జైలు శిక్ష విధించడం జరిగింది. సైబర్ సైబర్ క్రైమ్ సంబంధించి 630 కేసులు నమోదు చేయబడ్డాయని సిపి తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 6040 కేసులు పరిష్కారం కాగా ఇందులో 2573 మందికి శిక్షలు ఖరారు కాబడ్డాయి. ఇందులో ప్రధానంగా 16 మందికి జీవితఖైదు శిక్ష పడగా, మరో ముగ్గురికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధించబడిరది. గతే ఏడాది కంటే మూడు శాతం అధికంగా నేరస్తులకు శిక్షలు విధింబడ్డాయని ప్రధానం నేరాల నియంత్రణలో టాస్క్‌ఫోర్స్ పోలీసుల పనితీరు అభినంద నీయమని ఈ విభాగం వివిధ నేరాలకు సంబంధించి మొత్తం 418 కేసుల్లో 978 మంది అరెస్టు చేయడంతో పొటు సూమారు 14.80కోట్ల రూపాయల స్వామగ్రి స్వాధీనం చేసుకున్నాట్లుగా పోలీస్ కమిషనర్ వెల్లడి పరచారు. రాబోవు నూతన సంవత్సరంలో సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సహకారం నేరాల నియంత్రణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, శాంతి భద్రతల పరిరక్షణే వరంగల్ కమిషనరేట్ పోలీసుల ప్రధాన లక్ష్యమని సిపి తెలిపారు. ఈ కార్యక్రమములో డిసిపి లు రాజమహేంద్ర నాయక్, కవిత, ఏ.ఎస్పీ చేతన్, అదనపు డిసిపి రవి, ప్రభాకర్, శ్రీనివాస్‌తో పాటు, ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐ లు పాల్గోన్నారు.

---

# మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లో విజయ వంతమైన చికిత్స

**హన్మకొండ,డిసెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** మెడికవర్ హాస్పిటల్ వరంగల్ లోని వైద్యులు తీవ్రమైన గుండె సమస్యతో ఆసుపత్రికి వచ్చిన 47 ఏళ్ల పురుష రోగికి విజయ వంతంగా చికిత్స అందించారు. ఛాతీ నొప్పి మరియు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తో ఆసుపత్రికి వచ్చిన ఈ రోగికి గతంలో ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్ (ఐ హెచ్ డి), మధుమేహం మరియు అధిక రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నాయి. గమనించ దగ్గ విషయం ఏమిటంటే, ఈ రోగి కొన్ని రోజుల క్రితమే అదే ఆసుపత్రిలో కొరోనరీ యాంజియోగ్రఫీ చేయించుకున్నారు. అయితే, లక్షణాలు మరింత తీవ్రంగా మారడంతో తిరిగి ఆసుపత్రికి వచ్చారు. తదుపరి పరీక్షల్లో అతనికి డబుల్ వెసెల్ కొరోనరీ ఆర్టరీ డిసీజ్ ఉండటంతో పాటు, ఎడమ ప్రధాన ధమనిగా పరిగణించబడే ఎల్ఏడీ ఆర్టరీలో 100 శాతం బ్లాకేజ్ ఉన్నట్లు గుర్తించారు. అదనంగా స్టెంట్ థ్రాంబోసిస్ కూడా ఉండటం వల్ల ఈ కేసు అత్యంత సంక్లిష్టంగా మరియు ప్రమాదకరంగా మారింది. ఈ అత్యవసర పరిస్థితిలో డాక్టర్ శ్రవణ్ కుమార్ ఆర్, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ నాయకత్వంలో రోగికి తక్షణమే




ఆధునిక గుండె చికిత్స చేపట్టారు. తీవ్రమైన ప్రమాదం ఉన్నప్పటికీ, వైద్య బృందం విజయవంతంగా ప్రైమరీ యాంజియోప్లాస్టీ నిర్వహించి, ఎల్ఏడీ ఆర్టరీలో డ్రగ్ ఎల్యూటింగ్ స్టెంట్ ను అమర్చడం ద్వారా గుండెకు రక్త ప్రసరణను పునరుద్ధరించారు. చికిత్సకు రోగి మంచి స్పందన చూపించి, ఆరోగ్య పరిస్థితిలో స్పష్టమైన మెరుగుదల కనబరిచాడు. అతనికి యాంటీప్లేట్‌లెట్ థెరపీ, రక్తపోటు నియంత్రణ మందులు, స్టాటిన్లు, డయూరెటిక్స్ మరియు ఇతర సహాయక చికిత్సలు అందించారు. అంతర్గత వైద్య విభాగం మరియు నెఫ్రాలజీ నిపుణులతో కూడిన మల్టీ డిసిప్లినరీ బృందం రోగి సంరక్షణను సురక్షితంగా, సమగ్రంగా నిర్వహించింది. పూర్తి స్థిరత్వం సాధించిన అనంతరం, రోగిని డిశ్చార్జ్ చేసారు. ఈ సంఘటన అత్యంత సంక్లిష్టమైన మరియు ప్రాణాపాయ గుండె అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనే మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఆధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన నిపుణులు మరియు సమయోచిత నిర్ణయాల వల్ల రోగి ప్రాణాలు కాపాడబడినట్లు తెలిపారు.

---

# ప్రయాణికుడికి విలువైన వస్తువును అందించిన ఆర్టీసీ సెక్యూరిటీ

**పోయిన వస్తువు దొరికినందుకు ఆనందం వ్యక్తం చేసిన ప్రయాణికుడు**

**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** విలువైన వస్తువు పోయిందని బాధపడే వారెందరో ఉన్నారు. తిరిగి ఆ వస్తువు చేతికి అందుతే వారి ఆనందానికి అవధులు ఉండవు. తొర్రూర్ నుండి ఉప్పల్ ఎక్స్ రోడ్ కు వెళ్లిన ప్రయాణికుడు తన విలువైన వస్తువులు అందులోనే మరిచి వెళ్లిపోయారు. విషయాన్ని గ్రహించిన ప్రయాణికుడు తను తీసుకున్న టికెట్ పై గల నెంబర్ సహాయంతో తొర్రూర్ బస్టాండ్ కి ఫోన్ చేశాడని అన్నారు. అందులోని డ్రైవర్ కు విషయాన్ని విన్నవించగా ఆ వస్తువులు జాగ్రత్తపరిచి తిరిగి తొర్రూరు ఆర్టీసీ బస్టాండ్




చేరుకున్న బస్సులో నుండి బస్టాండ్ సెక్యూరిటీ దర్గయ్య ఆ వస్తువును కంట్రోల్ రూమ్ లో ఇచ్చారు. తిరిగి ఆ ప్రయాణికుడికి ఫోన్ ద్వారా విషయాన్ని విన్నవించగా అతడు తిరిగి మరల వచ్చి తన వస్తువును స్వాధీనం చేసుకున్నారు. ఇది అంతా శనివారం రోజు జరిగిన సంఘటన ప్రయాణికుడికి బస్టాండ్ కంట్రోలర్ సోమయ్య సెక్యూరిటీ దర్గయ్య విలువైన వస్తువులు ప్రయాణికునికి అందజేశారు. తన వస్తువు తనకు దొరికినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

---

# నూతన సర్పంచ్‌కి సన్మానం చేసిన తాసిల్దార్ నంగునూరు రమేష్



**ఖానాపూర్ డిసెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన దాసరి రమేష్ ను శనివారం రోజు మర్యాదపూర్వకంగా ఖానాపురం తాసిల్దార్ నంగునూరు రమేష్ ని కలవగా.. నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన దాసరి రమేష్ ను తహశీలార్దు నంగునూరు రమేష్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు ప్రజలకు అందుతాయని దీనికి మీ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీలార్దు రాజా రేణుక, ఆర్.ఐ లు గాయత్రి,స్వామి రికార్డు అసిస్టెంట్లు సుధాకర్ శివకోటి జీపీవోలు స్వప్న,రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే పరేడ్‌కి సైనిక్ స్కూల్ విద్యార్థి ఎంపిక



**ఖానాపూర్ డిసెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** న్యూఢిల్లీలో 26 జనవరి న జరిగే రిపబ్లిక్ డే పరేడ్ కి తమ సైనిక్ స్కూల్ విద్యార్థి విశ్వాస్ తేజ్ డిగ్రీ ద్వితీయ సంవత్సరం ఎంపికైనట్లు ప్రిన్సిపల్ గట్ల సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ భారత రాష్ట్రపతి, ప్రధానమంత్రి మరియు ఇతర విదేశీ అతిథుల ముందు రిపబ్లిక్ డే రోజున తమ విద్యార్థి తన టీం మరియు ఇతర భారత సైనిక దళాల



తోపాటు గా భారత జాతీయ పతాకానికి మరియు గౌరవ రాష్ట్రపతికి సెల్యూట్ చెప్పే సదవకాశాన్ని పొందడం గర్వకారణం అని తెలిపారు. తమ సైనిక్ స్కూల్ ఏర్పడిన తర్వాత తొలిసారిగా ఈ అవకాశం దక్కిందని తెలిపారు. దీనికోసం ఈ విద్యార్థి జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో ఎన్సిసి అధికారులు నిర్వహించిన, సిడిసి, ఐజిసి, ప్రీ ఆర్డిసి లాంటి ఏడు క్యాంపులలో రాష్ట్ర నలుమూలల నుంచి పాల్గొన్న ఇతర విద్యార్థులతో పోటీలో పాల్గొని అర్హత సాధించడం ఆ విద్యార్థి అంకితభావానికి, కష్టపడే తత్వానికి నిదర్శనం అని తెలిపారు. ఈరోజు ఈ విద్యార్థి తన టీం తో ఎన్సిసి అధికారుల పర్యవేక్షణలో ఢిల్లీ పయనమైనట్లు తెలిపారు. అర్హత సాధించిన విశ్వాస్ తేజ్ ని ప్రిన్సిపల్ గట్ల సురేందర్, డైరెక్టర్ దామోదర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు గురుకుల ఉన్నతాధికారులు అభినందించారు.

# కనీస సౌకర్యాలు లేని వైన్స్ షాప్‌లు

- విచ్చలవిడిగా బెల్టు షాప్‌లకు మద్యం సరఫరా
- ఎక్సైజ్ అధికారులు స్పందిస్తారా...?



**ఖానాపూర్ డిసెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండల పరిధిలోని ఖానాపూర్, అశోక్ నగర్ లొ నూతనంగా టెండర్లు వచ్చిన వైన్స్ షాప్ లకు కనీస సౌకర్యాలు లేక మద్యం ప్రియులు ఇబ్బందులు పడుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. వివరాలలోకి వెళితే మండలంలోని నూతనంగా ఏర్పాటు చేసిన రెండు వైన్స్



షాప్ లు ఉండగా ఏ వైన్స్ షాప్ కు వెళ్లిన టాయిలెట్స్,నల్లలు లేక మద్యం ప్రియులు బహిరంగ ప్రదేశాలలో ఎక్కడపడితే అక్కడ మలవిసర్జన చేయడం. రహదారి పక్కన తాగడం వంటి కార్యకలాపాలు చేపట్టడం. వల్ల వచ్చి పోయే వాహనదారులకు ఇబ్బందిగా ఉందని అన్నారు. వైన్ షాప్ యాజమాన్యం కనీసం ప్రభుత్వ నిబంధనలు కూడా పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యాపారాలు నడిపించడమే ధ్యేయంగా వారు వ్యవహరిస్తున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు నోరు మెదపడం లేదని మద్యం ప్రియులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి సంబంధిత వైన్ షాప్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని సౌకర్యాలను సమకూర్చే విధంగా చేయాలని మద్యం ప్రియులు కోరుకుంటున్నారు.

# నిరుపేద నీకెందుకు దిగులు.... సహాయం చేసేందుకు మేమున్నాము కదా నీకు చేదోడు వాదోడుగా...



**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆకలేస్తే అమ్మ అని అంటేనే అన్నం పెడుతుంది ఈరోజుల్లో వికలాంగులు అంటే మనకెందుకులే అనుకునే సమాజం ఇది. దేవులపల్లి పేరులోనే ఉంది దైవ గుణం ఆ శివుడే నీ దగ్గరికి పంపించాడు మరో దేవులపల్లి శ్రీకాంత్ ఉన్నాడు నీ చెంతనే శ్రీ శ్రీ అంతటి గుణం కలవాడు శ్రీమంతుడు కాకపోయినా ఉన్నంతలో కూడా వీరిద్దరూ కల్మిడిగా నిన్ను వికలాంగుడిగా చూడటం లేదు మనసున్న మారాజులు అంటే ఇలా ఉంటారు అందుకే ఇచ్చారు నీకు వీలు చైర్. ఒక నిరుపేద వికలాంగుడికి. మహబూబాబాద్ పట్టణంలోని ఎస్ బుక్ మార్ట్ మరియు జనరల్ స్టోర్ యజమానులు దేవులపల్లి శివకృష్ణ దేవులపల్లి శ్రీకాంత్ బహుమతిగా అతడికి వికలాంగుడని భావించకుండా వీల్ చైర్ను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఇంకా ఇలాంటి నిరుపేదలకి చేయూతని ఇవ్వాలని కోరుకుంటున్నామని అన్నారు ఇంతటి ఆర్థిక సాయం చేసిన బుక్ స్టాల్ యజమాని కి వికలాంగుడు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలోని పలువురు శివకృష్ణ ,శ్రీకాంత్ లను అభినందించారు పెద్దలు. వీరిద్దరికీ వ్యాపారంలో పై స్థాయికి ఎదగాలని వీరిని దీవించారు.

## హుజూరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రి అంబులెన్స్ పత్రాలు అందించిన కేంద్రమంత్రి బండి సంజయ్ ...





**హుజూరాబాద్,డిసెంబర్27(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన సొంత నిధులతో హుజురాబాద్ జనరల్ హాస్పిటల్ కి అందజేసిన అంబులెన్స్ కు సంబంధించిన పత్రాలను శనివారం రోజున కరీంనగర్ పార్లమెంటు బిజెపి వెహికల్ ఇంచార్జి సాంబయి పల్లి శ్రీనివాస్ రెడ్డి ద్వారా ఆస్పత్రి వైద్య అధికారి నల్ల నారాయణరెడ్డి కి అందజేశారు. ఈ అంబులెన్స్ ద్వారా హుజురాబాద్ నియోజకవర్గంలోని రోగులకు అత్యవసర వైద్య సేవలు అందించడం సులభమవుతుందని ఆస్పత్రి అధికారులు తెలిపారు. హుజురాబాద్ ఆస్పత్రి కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారని, కరోనా సమయం నుంచి నేటి వరకు ఆస్పత్రికి అవసరమైన వైద్య పరికరాలను కేంద్ర మంత్రి సమకూర్చారాని ఆస్పత్రి వైద్యులు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## బోర్ ప్రారంభించిన బీజేపీ నాయకులు...





**కరీంనగర్ రూరల్,డిసెంబర్27(పీసీడబ్ల్యూ న్యూస్):**కొత్తపల్లి మండలంలోని ఎలగందల్ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో లో విద్యార్థులు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని, ఇటీవల స్థానిక బిజెపి నాయకులు సమస్యను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు.మంత్రి బండి సంజయ్ వెంటనే స్పందించి బోర్ వేయించారు. అట్టి బోర్ కి శనివారం రోజున మోటార్ బిగించి ఈరోజు ప్రారంభించారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు , గ్రామస్తులు కేంద్రమంత్రి బండి సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ఆనందం ,బిజెపి మాజీ మండల అధ్యక్షులు కడార్ల.రతన్ కుమార్, నాయకులు గుజ్జ దావా సతీష్, గుండా సిద్దు, మిట్ట వంశీ, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ లేలాండ్ ఫోర్ వీలర్ ఢీకొని వ్యక్తి మృతి

**మాడుగులపల్లి/డిసెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** మాడుగులపల్లి మండల కేంద్రంలో అశోక్ లేలాండ్ ఫోర్ వీలర్ ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే మాడుగులపల్లి గ్రామ కేంద్రంలో రెండు మోటార్ సైకిల్ పై వ్యక్తులు యూటర్న్ తీసుకునే క్రమంలో వెనుక నుండి వేగంగా వస్తున్న అశోక్ లైలాండ్ దోస్త్ టిఎన్ 20 డీకే 4438 గల వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కొండ నాగరాజు అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. నరేందర్ కు తీవ్రగాయాలు కావడంతో నల్గొండ ఐకాన్ ఆస్పత్రికి తరలిం చారు. ఇట్టి సంఘటనపై మృతుడి యొక్క భార్య కొండ రేణుక ఇచ్చిన ఫిర్యాదు పై మాడుగులపల్లి ఎస్సై కృష్ణయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి ఇద్దరు కూతుర్లు కొలరు.



# పతకాలే లక్ష్యంగా విద్యార్థులకు క్రీడల్లో తర్ఫీదు: మంత్రి పొన్నం ప్రభాకర్









**కరీంనగర్,డిసెంబర్27(పీసీడబ్ల్యూ న్యూస్):** జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పతకాలు సాధించేలా తెలంగాణ విద్యార్థులకు క్రీడల్లో తర్ఫీదు వస్తున్నామని రాస్తా బీసీ సంక్షేమ రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. శనివారం అంబేద్కర్ స్టేడియంలో 12వ రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రస దేశ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పథకాలు సాధించేలా విద్యార్థులకు క్రీడా నైపుణ్యాలు మెలకువలు నేర్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని నెలకొల్పిందని చెప్పారు. భవిష్యత్తులో జరిగే అన్ని రకాల క్రీడా పోటీల్లో తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల ప్రాతినిధ్యం ఉండేలా చూడడమే కాకుండా విద్యార్థులను ఆ దిశగా ప్రోత్సహిస్తామని ఆయన చెప్పారు.నిత్య జీవితంలో క్రీడలు భాగం కావాలన్నారు.విద్యార్థులే కాకుండా పెద్దవారు కూడా వయసుతో సంబంధం లేకుండా క్రీడల్లో సాధన చేయాలని,వ్యాయామ అలవాట్లు కొనసాగించాలన్నారు.క్రీడల నిర్వహణకు ప్రభుత్వ ప్రోత్సాహం తప్పకుండా ఉంటుందని మంత్రి చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మానసికల్లాసానికి, శారీరక దేహ నారుధ్యానికి క్రీడలు తోడ్పడుతాయన్నారు. క్రీడాకారుల్లో మానసిక పరిపక్వత, మనోనిభరం మెండుగా ఉంటుందన్నారు. క్రీడల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నదని ఆయన చెప్పారు. అథ్లెటిక్ నిర్వాహకులను ఆయన అభినందించారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూశారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలు దోహదపడతాయని, అంతే కాకుండా అనేక ఒత్తిళ్ల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తాయన్నారు. ఆరోగ్యం మహాభాగ్యం అని, అందుకే ప్రభుత్వం ఆరోగ్యవంతమైన సమాజం కోసం పాటుపడుతున్నదని చెప్పారు. అందులో భాగంగానే క్రీడలను, క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని ఆయన గుర్తు చేశారు. మాస్టర్ అథ్లెటిక్ పోటీల నిర్వాహకులను ఆయన ప్రత్యేకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ అథ్లెటిక్స్ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి లక్ష్మారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ తో పాటు పద్మాదేవేందర్, సిద్ధారెడ్డి, లక్ష్మణ్, వరాల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ లో సిబిజి ప్లాంట్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి


**ఆయిల్ ఇండియా లిమిటెడ్‌కు లేఖ రాసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోజుకు 400 టన్నుల మున్సిపల్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతుంది**

**సిబిజి ప్లాంట్ ఏర్పాటు కోసం అవసరమైన స్థలాన్ని కేటాయించ డానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది**



**హన్మకొండ,డిసెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):**వరంగల్ నగరంలో సుస్థిర సేంద్రీయ వ్యర్థాల నిర్వహణ కోసం కంప్రెస్డ్ బయో గ్యాస్ సి బి జి ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆయిల్ ఇండియా లిమిటెడ్ (నోయిడా) చైర్మన్‌కు లేఖ రాశారు. విద్యా, వాణిజ్య కార్య కలాపాల విస్తరణతో వరంగల్ నగర జనాభా వేగంగా పెరుగుతోందని, దీని ఫలితంగా గృహాలు, హోటళ్లు, హాస్టళ్లు, విద్యా సంస్థలు, దేవాలయాలు, వాణిజ్య సంస్థల నుంచి భారీగా సేంద్రీయ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లేక ద్వారా వివరించారు.. ప్రస్తుతం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోజుకు సుమారు 400 టన్నుల మున్సిపల్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతుండగా, క్లస్టరింగ్ ద్వారా ఈ పరిమాణం 650 టన్నుల వరకు చేరే అవకాశముందని తెలిపారు. ఈ వ్యర్థాలను సమర్థవంతంగా వినియోగించేందుకు వరంగల్‌లో సి బి జి ప్లాంట్ ఏర్పాటు అత్యంత అవసరమని పేర్కొన్నారు. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గంలో ప్లాంట్ ఏర్పాటు కోసం అవసరమైన స్థలాన్ని కేటాయించడానికి సిద్ధంగా ఉన్నామని, ముందుగా సాధ్యత (ఫీజిబిలిటీ) అధ్యయనం నిర్వహించి అనంతరం ప్లాంట్ మంజూరు చేయాలని ఆయిల్ ఇండియా లిమిటెడ్‌ను వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు. ఆయిల్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న 25 కంప్రెస్డ్ బయోగ్యాస్ (సి బి జి) ప్లాంట్లలో ఒక యూనిట్‌ను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కూడా ఏర్పాటు చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. ఈ మేరకు ఆయిల్ ఇండియా లిమిటెడ్‌కు లేఖ రాసిన ఆమె, ఇప్పటికే అస్సాం, ఒడిశా రాష్ట్రాలలో ఇలాంటి యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారని గుర్తు చేశారు. అదే తరహాలో వరంగల్ నగరంలోని మున్సిపల్ వ్యర్థాలను వినియోగించి బయోగ్యాస్ ఉత్పత్తి చేసేలా ప్లాంట్‌ను ఆయిల్ ఇండియా ఏర్పాటు చేయాలని ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు. వరంగల్ పరిసర ప్రాంతాల్లో కూరగాయల మార్కెట్లు, హోటళ్లు, హాస్టళ్లు, స్లాటర్ హౌసులు, గృహాల నుంచి వచ్చే వేరు చేసిన సేంద్రీయ వ్యర్థాలు ప్లాంట్‌కు అవసరమైన ముడి పదార్థంగా సమృద్ధిగా లభ్య మవుతాయని తెలిపారు. దీనివల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. వరంగల్ ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్లాంట్‌కు వెంటనే అనుమతులు ఇవ్వాలని కేంద్రాన్ని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు.



DR. KADIYAM KAVYA
MBBS, MD
MEMBER OF PARLIAMENT
(LOK SABHA)
WARANGAL IC-399

MEMBER:
- Standing Committee on Health and Family Welfare
- Consultative Committee on Skill Development & Entrepreneurship
- National Assisted Reproductive Technology and Surrogacy Board
- Committee on Empowerment of Women

403 Narmada, MP Flats
Dr. B. D. Marg Area, New Delhi-110 001
Constituency Address:
H. No. 2-7-1041/3, Road No. 2
Kanakadurga Colony, Waddepally
Hanamkonda- 506 370
Hanamkonda District, Telangana
E-mail: drkadiyamkavyampwgl@gmail.com
Mobile : 9885656065, 9499100399

**Lr.No.MP WGL(TG)/168/2025 Dated: 25-12-2025**

To
The Chairman,
Oil India Limited,
Noida, Uttar Pradesh.

Respected Sir,

Sub: Request for Setting Up a CBG Plant for Sustainable Organic Waste Management in Warangal- reg.

-oOo-

This is to draw your kind attention to the rapidly increasing challenge of organic waste management in Warangal city, Greater Warangal Municipal Corporation has been witnessing sustained population growth owing to its emergence as a major educational hub, expansion of commercial activities. As a result, the daily generation of biodegradable waste from households, hotels, hostels, educational institutions, temples, and commercial establishments has increased significantly.

The Warangal Municipal Corporation is producing 400 tons of municipal waste per day, clustering of the municipal waste can be done reaching upto nearly 650 tons per day, we are ready to provide land for CBG plant establishment in my loksabha constituency. Kindly, see the feasibility and then sanction a CBG plant in Warangal.

In this context, the establishment of a Compressed Bio-Gas (CBG) plant at Warangal is both timely and essential. The city and adjoining regions offer availability of segregated organic waste in adequate quantities, supplemented by feedstock from vegetable markets, hotels, hostels, slaughterhouses, and household municipal waste Hence, I request you to kindly consider establishing a CBG plant at Warangal at the earliest.

Thanking you,

Warm Regards,

(DR.KADIYAM KAVYA)

# తరచూ జరుగుతున్న ప్రమాదాల నివారణకు చర్యలు

- వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ నుంచి ఉనికిచర్ల రోడ్డు



**హన్మకొండ,డిసెంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):**వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. హన్మకొండ వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ నుంచి ఉనికిచెర్ల వరకు ఉన్న రహదారిలో వరుసగా జరుగుతున్న ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో, శనివారం నగర మేయర్ గుండు సుధారాణి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఇంజనీరింగ్ లోపాల వల్ల ఈ రోడ్డు లో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ప్రమాదాలకు కారణమైన బ్లాక్ స్పాట్‌లను గుర్తించి, శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపడతామని చెప్పారు. పోలీసు అధికారిగా తన అనుభవాన్ని ఉపయోగించి మున్సిపల్, ఆర్ అండ్ బి, పోలీసు శాఖల అధికారులతో కలిసి సమస్యలను సమీక్షించి అవసరమైన సూచనలు చేశామని పేర్కొన్నారు..రోడ్డు ప్రమాదాలు జరగకుండా అన్ని శాఖల సమన్వయంతో తగిన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు తప్పని సరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో సమయం దొరికినప్పుడు ఖచ్చితంగా రోడ్డు ప్రమాదాల గురించి సీఎం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు శాశ్వతంగా పరిష్కార దిశగా కృషి చేస్తాను అన్నారు...ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ఆర్ అండ్ శాఖ అధికారులు, అధికారులు నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క - సారలమ్మ జాతరకు అత్యున్నత రవాణా సౌకర్యం

- భక్తుల సౌకర్యార్థం టీజీఎస్ ఆర్‌టీసీ అదనపు బస్సులు ఏర్పాటు
- కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలోమన్
- ఖమ్మం ఆర్టీసీ అధికారులతో సమీక్షా సమావేశం





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆసియాలోనే అతిపెద్ద ఆదివాసి జాతర అయిన సమ్మక్క - సారలమ్మ జాతరకు భక్తులకు అవసరమైన రవాణా సౌకర్యాలను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్‌టీసీ) అవసరమైన చర్యలు ప్రారంభించిందని కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలోమన్ అన్నారు. ఈ క్రమంలో కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలోమన్, ఖమ్మం రీజనల్ మేనేజర్ కార్యాలయంలో శనివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం అదనపు బస్సులు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, రోజువారీ నడుపవలసిన బస్సులు, భక్తులకు అవసరమయ్యే సదుపాయాల కల్పన, జాతర విధులు నిర్వహించే ఉద్యోగులకు మౌలిక సదుపాయాల కల్పన తదితర ఏర్పాట్లపై వివరంగా చర్చించారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చూడటానికి అన్ని విభాగాల నుండి అవసరమయిన సమన్వయం చేసుకోవాలని తద్వారా భక్తులకు అత్యున్నత రవాణా ఏర్పాట్లను చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఖమ్మం రీజనల్ మేనేజర్ ఎ. సరిరాం, డిప్యూటీ రీజనల్ మేనేజర్ మల్లయ్య, అకౌంట్స్ ఆఫీసర్ జ్యోత్స్న, పర్సనల్ ఆఫీసర్ సంపత్, రీజియన్ లో పనిచేస్తున్న డిపో మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా ఎటూరు నాగారం మండలం మేజర్ గ్రామ పంచాయతీలో ఒక విశేష ఘటన చోటు చేసుకుంది



**ఎటూరు నాగారం,డిసెంబర్27(పీసీడబ్ల్యూ న్యూస్):** గ్రామ పంచాయతీ పరిధిలోని 12వ వార్డుకు చెందిన ముసలి ప్రతాప్, వెంకట్ లక్ష్మి దంపతులు తమ నివాస గృహానికి ఇంటి పన్ను మంజూరు చేయాలంటూ అధికారికంగా మొదటి దరఖాస్తును సమర్పించారు. ఈ దరఖాస్తును గ్రామ పంచాయతీ సర్పంచ్ కాకుల మర్రి శ్రీలత అందజేయడం జరిగింది. గ్రామాభివృద్ధిలో భాగంగా ప్రతి ఇంటికి పన్ను నమోదు ఎంతో కీలకమని, దీని ద్వారా ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు కావడానికి అవకాశం కలుగుతుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ ఇళ్లను పంచాయతీ రికార్డుల్లో నమోదు చేయడం అభినందనీయమని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాకుల మర్రి శ్రీలత మాట్లాడుతూ, మిగిలిన వార్డు ప్రజలు కూడా ఇదే విధంగా ముందుకు వచ్చి ఇంటి పన్ను నమోదు చేయించుకోవాలని సూచించారు. ముసలి ప్రతాప్, వెంకట్ లక్ష్మి దంపతులు చేసిన ఈ తొలి దరఖాస్తు గ్రామంలో అవగాహన పెంచేందుకు దోహదపడుతుందని, భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి ఇది ఒక మంచి ఆరంభమని పలువురు కొనియాడుతున్నారు.

## రోడ్ మీద దుమ్ము సమస్యకు పరిష్కార చర్యలు చేపడుతున్న గ్రామ పంచాయతీ పాలకవర్గం





**రామడుగు, డిసెంబర్27(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలో రోడ్డు మీద వాహనాల రద్దీతో తీవ్రమైన దుమ్ము లేవడం వల్ల ప్రజలు,దుకాణదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆ సమస్యకి పరిష్కారంగా రామడుగు గ్రామ పంచాయతీ పాలకవర్గం సర్పంచ్ మహమ్మద్ మోయిజ్,ఉప సర్పంచ్ పేందోట రాజు,వార్డు సభ్యులు కర్నె శ్రీలత,సిరిగిరి వెంకటేశం,మేడారం అర్చన ,నీలం అరుణ,రాగం స్వప్న, మహమ్మద్ దాదా సాహెబ్,మామిడి కుమార్,సామంతుల సుజాత,మామిడి దిలీప్ కుమార్, మామిడి శ్రవణ్,కారుపాకల నరేష్,చంద అనిల్,సిరికొండ పల్లవి,కార్యదర్శి శ్రీనివాస్ మన మైన్ రోడ్ కి ఇరువైపులా గ్రామ పంచాయతీ సిబ్బందితో మట్టిని తీయించి చదును చేసి రోడ్ మీద దుమ్ము లేకుండా ఊడ్చి ,వాటర్ కొట్టివ్వడం వంటి పనులను ప్రారంభించరు.

## ఏదులాపురం మునిసిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం











**9 నెలల కాలంలో సమీకృత మండల కార్యాలయాల భవన నిర్మాణ పనులు పూర్తి**

**రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు**

**ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో ఖమ్మం రూరల్ మండల సమీకృత కార్యాలయాల భవన సముదాయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో ఖమ్మం రూరల్ మండల సమీకృత కార్యాలయాల భవన సముదాయ నిర్మాణ పనులకు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ అభివృద్ధి పనులు కూడా ఎక్కడ తగ్గకుండా ప్రజా ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగా లేకపోయినా ఖమ్మం రూరల్ మండలంలో కార్యాలయ సముదాయ నిర్మాణ పనులు 45 కోట్ల రూపాయలతో చేపట్టామని, వీటిని 8 నుంచి 9 నెలల కాలంలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఒకే చోట ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసి సుపరిపాలన అందించాలని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి గత 2 సంవత్సరాల కాలంలో 221 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మున్సిపాలిటీలో అవసరమైన రోడ్లు, డ్రైయిన్, త్రాగునీటి సరఫరా, ఇతర పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నెరవేర్చే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని, పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 530 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, రాబోయే 3 సంవత్సరాల కాలంలో రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. పేదలు ఆత్మగౌరవంగా భావించే సొంతింటి కలలను నెరవేర్చె దిశగా ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లులు రెగ్యులర్ గా చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... 45 కోట్ల వ్యయంతో సమీకృత మండల కార్యాలయ సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, మండల కార్యాలయ పనులు కూడా వడి వడిగా సాగుతున్నా యని, రాబోయే ఆగస్టు నాటికి ప్రజలకు ఈ సముదాయం అందుబాటులోకి తీసుకొని రావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఖమ్మం రూరల్ మండలానికి సంబంధించి 13 శాఖల కార్యాలయాలు ఒకే చోట ఉండేలా నిర్మాణ పనులు జరుగుతున్నా యని, ఇక్కడ భవన నిర్మాణ నాణ్యతలో మంచి ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వివిధ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయా లకు వచ్చే ప్రజల కోసం అన్ని సదుపాయాలతో కూడిన వెయిటింగ్ హాలు, లాంజ్, అధికారులకు మంచి ఛాంబర్స్ తో కలెక్టరేట్ కంటే మెరుగ్గా మండల సముదాయ కార్యాలయ భవనాన్ని మంత్రి సూచనలు మేరకు డిజైన్ చేశామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం తదుపరి ఖమ్మం రూరల్ మండలంలోని 129 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ/షాదీముబారక్ చెక్కులను అందజేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఆర్డీఓ నరసింహా రావు, ఆర్ అండ్ బి ఇఇ పవార్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రామ్ ప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మిలిటెంట్ పోరాటాలకు పిలుపు

**శ్రామిక విభజనను వ్యతిరేకిద్దాం**

**సీఐటీయూకు అనేక సవాళ్లు**

**2026 కార్మిక సంఘాలకు కీలక ఏడాది**

**ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సాధారణ సమ్మె**

**సీఐటీయూ ఖమ్మం జిల్లా కార్యాలయ భవన ప్రారంభోత్సవంలో సంఘం జా తీయ ఉపాధ్యక్షులు ఏకే పద్మనాభన్. జాతీయ కోశాధికారి సాయిబాబు, వ్యవసా య కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్**

**ఖమ్మంలో కార్మికుల భారీ ర్యాలీ**



















**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మిలిటెంట్ పోరాటాలకు కార్మికులు సమాయత్తం కావాలని సీఐటీయూ జ జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ ఏకే పద్మనాభన్ పిలుపునిచ్చారు. 2026 ఏడే ది శ్రామికలోకానికి కీలక సంవత్సరం అవుతుందన్నారు. మోడీ ప్రభుత్వ శ్రామి క వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సాధారణ సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలో నూతనంగా నిర్మించిన సీఐటీయూ జిల్లా కార్యాలయం (బీటీ రణదివే) భవనాన్ని పద్మనాభన్ శనివారం ప్రారంభించారు. అంతకుముందు ఖమ్మం పెవిలియన్గ్రౌండ్ నుంచి గట్టయ్య సెంటర్ లోని భవనం వరకు నిర్వహించిన ర్యాలీలో సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కా రాములు, పాలడుగు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య తదితరులతో కలిసి పాల్గొన్నారు. యూనియన్ జెండాను సీనియర్ నాయకులు పి.రాజారావు ఆవిష్కరించిన అనంతరం భవనాన్ని పద్మనాభన్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. **వర్గపోరాటాల్లో సీఐటీయూ పాత్ర భిన్నం** బీటీ రణదివే పేరుతో ఉన్న స్మారక భవనాన్ని ప్రారంభించే అవకాశం రావటాన్ని గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. అందుకు ఖమ్మం జిల్లా సీఐటీయూ కమిటీ కి క ృతజ్ఞతలు తెలుపుతున్నానని ప్రకటించారు. సీటు అన్ని ట్రేడ్ యూనియన్ల వ ంటిది కాదన్నారు. వర్గపోరాటాలు నిర్వహించటంలో దీని పాత్ర భిన్నమైనదని, సవాళ్లతో కూడుకున్నడి అన్నారు. ఇది ఎప్పుడూ వర?సంకరణ విధానాలకు పాల్పడలేదని తెలిపారు. అనేక సవాళ్లను 1974 ఎమర్జెన్సీ సమయంలో, పీవీ నర్సింహారావు ప్రవేశపెట్టిన సంస్కరణల సమయం. నయా ఉదారవాద ఆర్థిక విధానాల సమయంలో సీఐటీయూ అనేక సవాళ్లు ఎదుర్కొందన్నారు. అయినా ఇటు కార్మికుల కోసం. అటు కర్షకుల కోసం సంయుక్త కార్మిక మంచ్ అనే పేరుతో పోరాటాలు నిర్వహిస్తూ వస్తోందన్నారు. 31 డిసెంబర్ న విశాఖపట్నంలో జరిగే సీఐటీయూ ఆలిండియా మహాసభలో ఫిబ్రవరి 12న దేశం యావత్తు సాధారణ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిస్తామని ప్రకటించారు. మోడీకి వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మె పిలుపు సంబంధించి చాలా ఎక్కువ సంఖ్యలో మిలిటెంట్గా పాల్గొనాలని తన ఆకాంక్ష అన్నారు. బీటీ రణదివే భవనం కేంద్రంగా ఈ పిలుపునకు, ఆద్యంతం జరిగే పోరాటాలకు పెద్ద ఎత్తున స్పందించాలని కోరారు. తెలంగాణ కార్మికలోకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. శ్రామికులను విభజించే విధానాన్ని కేంద్రం కొనసాగిస్తుందన్నారు. మతపరమైన విధానాలను తీసుకొచ్చి విభజనకు పాల్పడుతున్నారన్నారు. అచ్చేదిన్ అని చెప్పారు. మంచి రోజులు ఎక్కడొస్తున్నాయని ప్రశ్నించారు. ఐక్య పోరాటాలే శరణ్యమన్నారు. సంయుక్త కిసాన్ మంచ్ పేరుతో అన్ని కార్మిక సంఘాలు కలిసి పోరాటం చేస్తున్నాయన్నారు. 2026 శ్రామిక వరా?నికి ముఖ్యమైన సంవత్సరంగా ఉండబోతుందన్నారు. **కార్పొరేట్లకు బీజేపీ ఊడిగం : ఎం. సాయిబాబు** కార్పొరేట్లకు బీజేపీ ప్రభుత్వం ఊడిగం చేస్తుందని సీఐటీయూ జాతీయ కోశాధిక రి ఎం.సాయిబాబు విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాట వేధికైన ఖమ్మంజిల్లా సీఐటీయూ భవనానికి 'బీటీ రణదివే' పేరుపెట్టడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. సీఐటీయూ అంటే ఐక్యత పోరాటం అని తెలిపారు. నయ, ఉదారవాద విధానాలను తిప్పికొట్టాలన్నారు. దేశప్రజల ఐక్యతకు చిచ్చుపెట్టడమే బీజేపీ లక్ష్యమన్నారు. కార్మిక, శ్రామిక ప్రజానీకానికి సీఐటీయూ నూతన భవనం ఉద్యమ వేదిక కావాలని పిలుపునిచ్చారు. **వేతన కుదింపుకే ఉపాధిహామీ ఎత్తివేత** ఉపాధిహామీ చట్టాన్ని ఎత్తివేస్తే పట్టణాలపై ఒత్తిడి పెరిగి కూలీ రేట్లను తగ్గించొచ్చనే పెట్టుబడిదారి ఆలోచనను మోడీ ప్రభుత్వం అమలు చేస్తోందని వ్యవసాయ కార్మికసంఘం అఖిలభారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. ఉపాధిహామీ ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత వ్యవసాయ కార్మికులది మాత్రమే కాదని, రైతులు, కార్మికులందరిదీ అని సూచించారు. ఉపాధిహామీ పోతే ప్రజల కొనుగోలుశక్తి పడిపోతుందన్నారు. కార్మికలోకంతో పాటు ప్రజల ఇబ్బందులు పెరుగుతాయన్నారు. ఉపాధిహామీ మొత్తం శ్రామికులదని వివరించారు. చంద్రబాబు శిష్యుడు రేవంత్రెడ్డి లక్షల ఎకరాల భూములను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నారని, దీని వల్ల ఉపాధి పోతుందని అన్నారు. కార్మిక కోట్లతో వ్యవసాయ కార్మిక చట్టాలన్ని రద్దవుతాయని తాము ఎప్పటినుంచో హెచ్చరిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. జీరాంజీ చట్టంతో ఉపాధి ఉండకపోగా కార్పొరేట్లు ఎంట్రీ ఇస్తారని తెలిపారు. కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు సంఘటితంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. హిట్లర్ లాంటివాళ్లే ఎర్రజెండాను చూసి ఆత్మహత్య చేసుకున్నారని. ఏదో ఒకరోజు నరేంద్రమోదీకి కూడా ఆ గతి పడుతుందని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు తుమ్మ విష?వర్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, బి.మధు, రాష్ట్ర నాయకరాలు జ్యోతి, రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు, ఎస్.డబ్ల్యూ.ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వజ్రాల శ్రీనివాసరావు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పిన్నింటి రమ్య, సీఐటీయూ జిల్లా ఆఫీస్బేర పెరుమాళ్లపల్లి మోహన్రావు, వై.విక్రమ్. ముదాం శ్రీనివాసరావు, చలమల విఠల్ రావు, జిల్లా ఉపేందర్, బి.కోటేశ్వరి, బండారు యాకయ్య, ముత్తేమాల ప్రసా ద్. ఎం.తిరుమలాచార్యులు, మల్లూరు చంద్రశేఖర్, జలారపు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు అన్యాయం చేస్తే సహించేది లేదు

● తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ● ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా ● జీవో 252 ను సవరించాలని కలెక్టర్‌కు వినతి






**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 252 వల్ల రాష్ట్రంలోని పదివేల మంది జర్నలిస్టులకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని, అటువంటి జీవోను తక్షణమే సవరించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టిజెఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు. నూతన అక్రిడేషన్ లకు సంబంధించి జారీ చేసిన జీవో 252 ను సవరించాలని, పాత జీవోను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట టియుడబ్ల్యూజె (టిజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వ అనాలోచిత చర్యలవల్ల జారీచేసిన జీవో ఫలితంగా రాష్ట్రంలో పదివేల మంది జర్నలిస్టులకు అక్రిడేషన్లు అందకుండా పోయే ప్రమాదం ఉందని, పాత జీవో వల్ల వేలాదిమంది జర్నలిస్టులకు అక్రిడేషన్లు సక్రమంగా అందాయని, జర్నలిస్టుల మధ్య బేధాభిప్రాయాలు చూపిస్తూ అక్రిడేషన్లకు కోత విధించే విధానం హేయమైన చర్య అని దుయ్యబట్టారు. గతంలో అమలులో ఉన్న జీవో నం.239 ప్రకారం పెద్ద పేపర్లకు 20 మంది కరస్పాండెంట్లు, 20 మంది డెస్క్ జర్నలిస్టులు, 4 కెమెరామెన్లకు అక్రిడిటేషన్లు మంజూరు చేసే వారిని, ప్రస్తుతం జీవో నెం. 252 ద్వారా ఈ సంఖ్యను 12 కరస్పాండెంట్లు, 12 డెస్క్ జర్నలిస్టులు, 3 కెమెరామెన్లకు తగ్గించడం బాధాకరం అన్నారు. జిల్లా స్థాయిలో కూడా ఈ తరహా పత్రికలు, శాటిలైట్ ఛానళ్లకు కోత విధించడం ఆవేదన కలిగిస్తుందన్నారు. అలాగే, ప్రసారాలు జరుగుతున్న ప్రతి జిల్లాలో గతంలో 4 అక్రిడిటేషన్లు ఇచ్చేవారని, ఇప్పుడు ఒకే జిల్లాలో కేవలం 2 అక్రిడిటేషన్లు మాత్రమే ఇస్తామని పేర్కొనడం అనేక మంది జర్నలిస్టుల పై ప్రభావం చూపుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య, ప్రశాంత్ రెడ్డి, కె. హరీష్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, మందుల ఉపేందర్, యలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, తదితరులు మాట్లాడుతూ.. ముఖ్యంగా డెస్క్ జర్నలిస్టులను వేరు చేస్తూ 'మీడియా కార్డు' పేరిట విభజన తీసుకురావడం జర్నలిస్టు సమాజంలో తీవ్ర చర్చకు, అసంతృప్తికి దారితీస్తోందని,ఇది ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు. తక్షణమే 252 జీవోను సవరించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కు జర్నలిస్టుల బృందం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, మందటి వెంకటరమణ, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, పలు విభాగాలకు చెందిన జర్నలిస్టు నేతలు శ్రీధర్ శర్మ, కొరకొప్పుల రాంబాబు, బిక్కీ గోపి, పానకాలరావు, జీవన్ రెడ్డి, కరీష అశోక్, తిరుపతిరావు, జై కిసాన్ శ్రీనివాస్, వెంకటరెడ్డి, సాయి, కూరపాటి నరేష్, రోజా, మోహన్, కళ్యాణ్, నల్లమోతు శ్రీనివాస్, ఉల్లోజు రమేష్, శేఖర్, రవీందర్, వి5 యాదగిరి, హుస్సేన్, శంకర్, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, పాశం వెంకటేశ్వర్లు, మహేష్, సుధాకర్, పాల్గొన్నారు.

# సాంస్కృతిక, సామాజిక విలువలను పెంపొందించాలి

**దేశ మౌలిక సంస్కృతిపై దాడి జరుగుతుంది: ఇస్కఫ్ కన్వెన్షన్లో హైకోర్టు న్యాయవాది కడారు ప్రభాకర్రావు**




**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారతదేశ సంస్కృతి సామాజిక విలువలను పెంపొందించడానికి మేధావులు, కళాకారులు పాటుపడాలని హైకోర్టు న్యాయవాది కడారు ప్రభాకర్రావు పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం టిటిడిసి భవన్లో జరిగిన ఇండియన్ సొసైటీ ఫర్ కల్చరర్ కో ఆపరేషన్ అండ్ ఫ్రెండ్షిప్ (ఇస్కఫ్) పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన ఖమ్మం జిల్లా కన్వెన్షన్లో హైకోర్టు న్యాయవాది కడారు ప్రభాకర్రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి ప్రపంచంలోనే అత్యంత విలువైందని దానిని పరిరక్షించుకునేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాలన్నారు. భారతదేశం మతాలు, కులాలు, భాషలు, కళలకు నిలయమన్నారు. సోదర భావం, పరస్పర సహకారం భారత సమాజంలో విడదీయరాని బంధమన్నారు. భారత రాజ్యాంగం దేశ సమగ్రతకు, సమైక్యతకు కవచమన్నారు. ఇటీవల దేశంలో పెరిగిపోతున్న మతోన్మాద విచ్ఛిన్న శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ ముఖ్య సాంప్రదాయంగా నిలిచిందన్నారు. ప్రస్తుతం మిడి మిడి జ్ఞానంతో కొందరు మా మతమే గొప్ప అంటూ ఇతర మతాలపై దాడులు చేయడం, బోధనలు చేయడం దురదృష్టకరమన్నారు. ఒకవైపు పౌరులు మతాల కోసం కొట్టుకుంటుంటే పాలకులు దేశ సంపదను -విదేశాలకు తరలించే పనిలో పడ్డారన్నారు. పేదరిక నిర్మూలన చేశామని పాలకులు చెబుతున్నప్పటికీ దేశంలో 80 కోట్ల మంది రేషన్కార్డు కలిగి ఉన్నారంటే దాని అర్థం గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాదులు కొండపర్తి శ్రీనివాసరావు, విజయలక్ష్మి, ఐఏఎల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు పోటు కళావతి, ఏఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, ప్రజా కళాకారులు పమ్మి రవి, సీనియర్ న్యాయవాది పారుపల్లి అమర్చంద్, ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు బత్తుల నర్సింహారావు, మహిళా ప్రాంగణం మాజీ కో ఆర్డినేటర్ నాగసరస్వతి, నగర ప్రముఖులు సాధిక్, తెలంగాణ ఉద్యమకారులు బొమ్మెర రామ్మూర్తి, పలువురు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మన రాష్ట్ర జర్నలిస్టులకే అత్యధిక అక్రిడిటేషన్ కార్డులు

**కొత్త జీఓలో ఏమైనా మార్పులు అవసరమైతే సరిచేస్తాం**
**ఫీల్డ్, డెస్క్ మీడియాలకు ఇచ్చే కార్డుల మధ్య ఎలాంటి వివక్ష ఉండదు**
**అందరికీ సమాన సౌకర్యాలు కల్పిస్తాం..**
**ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**
**టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) వినతికి మంత్రి పొంగులేటి హామీ**





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే అత్మధిక అక్రిడిటేషన్ కార్డులు జర్నలిస్టులకు అందిస్తున్నామని, ఇది తమ ప్రభుత్వ బాధ్యత అని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శనివారం టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ఆధ్వర్యంలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం జారీ చేసిన 252 జీఓను సవరించాలని కోరుతూ ఖమ్మం రూరల్ మండలం తరుణిహాట్‌లో సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జర్నలిస్ట్ సంఘం నేతలతో మాట్లాడుతూ.. ప్రభుత్వం జారీ చేసిన జీఓలో ఎక్కడైనా పొరపాట్లు ఉన్నా, మార్పులు అవసరమనిపించినా వెనుకడుగు వేయకుండా సరి చేస్తామని హామీ ఇచ్చారు. అక్రిడిటేషన్ కార్డుల విషయంలో ఫీల్డ్ మీడియా వారికి, డెస్క్ జర్నలిస్ట్ లకు ఇచ్చే కార్డుల మధ్య ఎలాంటి వివక్ష, తేడా ఉండదని స్పష్టం చేశారు. డెస్క్ కార్డులున్న వారికి కూడా మీడియా కార్డులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ విషయంలో జర్నలిస్టుల నుంచి వచ్చే అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పెద్ద పత్రికలకు అక్రిడిటేషన్ కార్డుల కేటాయింపు తగ్గిందని చెబుతున్నారని, దీనిని కూడా పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య, ప్రశాంత్ రెడ్డి, కలువకొలను హరీష్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, మందుల ఉపేందర్, మందటి వెంకటరమణ, యలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, పాలేరు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి నంద్యాల ఉపేందర్, ఉపాధ్యక్షులు చాగంటి వెంకటేశ్వర్లు, కోశాధికారి గురుమూర్తి, జర్నలిస్టు నేతలు ఖమ్మం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, పానకాలరావు, సహాయ కార్యదర్శి జీవన్ రెడ్డి, జై తెలంగాణ పిన్నెల్లి శ్రీనివాస్, వెంకటరెడ్డి, సాయి, కూరపాటి నరేష్, నల్లమోతు శ్రీనివాస్, ఉల్లోజు రమేష్, శేఖర్, రవీందర్, ఉపేందర్, వి5 యాదగిరి, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, పాశం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల అగాధంలోనూ అభివృద్ధి ఆగదు: మంత్రి పొంగులేటి







**డిప్యూటీ సీఎం భట్టితో కలిసి అనంతనగర్‌లో**
**రూ. 2.25 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం**
**మరో సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన**



**నేలకొండపల్లి, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గత పాలకులు రాష్ట్రాన్ని రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టినా.. పేదవాడి సంక్షేమం కోసం ఇచ్చిన ప్రతి మాటను ఈ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలంగాణ రెవెన్యూ, గ ృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి నేలకొండపల్లి మండలంలో పర్యటించారు. **విద్యుత్ వెలుగులు.. కొత్త సబ్ స్టేషన్లు** కోనాయిగూడెం పంచాయతీ పరిధిలోని అనంత నగర్‌లో రూ. 2.25 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంత్రులు ప్రారంభించారు. అదే వేదికపై ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామంలో రూ. 1.75 కోట్లతో నిర్మించనున్న మరో సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. విద్యుత్ రంగంలో మౌలిక వసతులు మెరుగుపరుస్తూ రైతులకు, గ ృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తామన్నారు. **ఏప్రిల్ లో రెండో విడత** సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపట్టామని మంత్రి గుర్తుచేశారు. "వచ్చే ఏప్రిల్ నెలలో ప్రతి నియోజకవర్గానికి రెండో విడత ఇళ్లను తప్పనిసరిగా మంజూరు చేస్తాం. మాట తప్పే ప్రసక్తే లేదు" అని ఆయన భరోసా ఇచ్చారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 75% సర్పంచులు ఈ ప్రభుత్వానికి మద్దతు తెలపడం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు. **నిరంతరాయంగా సంక్షేమ పథకాలు** మహాలక్ష్మి కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు నిరంతరాయంగా అందుతాయని మంత్రి వివరించారు. విద్యార్థుల పట్ల మమకారంతో కాస్మెటిక్ ఛార్జీలను 200శాతం, డైట్ ఛార్జీలను 40శాతం పెంచినట్లు తెలిపారు. అనంతరం 55 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అజయ్ తండాలో రూ. 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మి నారాయణ, మద్దినేని బేబీ స్వర? కుమారి, స్థానిక ప్రజాప్రతి నిధులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


# సర్పంచుల ఫోరం మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**రామడుగు, డిసెంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల సర్పంచుల ఫోరం మండల కమిటీ శనివారం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. రాముడు మండల సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షునిగా లక్ష్మీపూర్ సర్పంచ్ ద్యావ అనంతరెడ్డి గౌరవ అధ్యక్షులుగా వీర్ల నర్సింగరావు ప్రదాన కార్యదర్శిగా మ్యాకల మహేశ్వరి ఉపాధ్యక్షులుగా గునుకోంద శైలజ యండి మోయిజ్ కార్యదర్శులుగా నునుగొండ అంజలి కదారి రాజేష్ కోశాదికారిగా శనిగరపు అంజన్ కూమార్ కార్యవర్గ సభ్యులుగా కత్తి సమత వేల్పుల మల్లేషం గాదే మదుకర్ రెడ్డి బత్తిని భవాని జాడి శారద బీమ యశోద లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు సర్పంచ్లు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తీర్మాణించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అనంతరెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచ్లది క్రీయశీలక పాత్ర అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఆయన ఎన్నికకు సహకరించిన సర్పంచ్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశానికి అల్గి చైర్మన్ ఉప్పుల ఆంజని ప్రసాద్ మాజీ జడ్పిటిసి ఒంటెల మురళీకృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి హరీష్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాజీ ఎంపీపీ మామిడి తిరుపతి పాల్గోన్నారు.



# 'జూబ్లీ' ఎన్నికల్లో జొన్నలగడ్డ రవికుమార్ ప్యానల్ విజయం తథ్యం








### • జోస్యం చెప్పిన జూబ్లీ క్లబ్ సీనియర్ సభ్యులు

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** డిసెంబర్ 28 తేదీన జరగనున్న జూబ్లీ ఆఫీసర్స్ క్లబ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న జొన్నలగడ్డ రవికుమార్ ప్యానల్ విజయం తథ్యమని పలువురు జూబ్లీ క్లబ్ మాజీ అధ్యక్షులు నాయకులు శనివారం రాత్రి సీక్వెల్ రీస్టార్ట్ లో జరిగిన సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వం గల జొన్నలగడ్డ రవికుమార్ ప్యానల్ ను గెలిపించాలని, అదేవిధంగా జూబ్లీ క్లబ్ అభివృద్ధికి పాటుపడాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోటీలో నిలబడ్డ జొన్నలగడ్డ రవికుమార్ మాట్లాడుతూ జూబ్లీ క్లబ్ స్థలాన్ని 10 ఎకరాల వరకు కేటాయింపు కోరుతూ సీనియర్ సభ్యులు ప్రజాప్రతినిధులను కలుపుకొని కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పబ్లిక్ క్లబ్ ఆదాయ వనరులను పెంచుకొనుటకు గౌరవ సభ్యుల రిక్రియేషన్ నిమిత్తం రిటైర్డ్ సభ్యుల ఆహ్లాదం కొరకు సిల్క్ గేమ్స్ పునరుద్ధరించటం కొరకు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. క్లబ్ సభ్యులందరి అభిప్రాయం మేరకు బార్ అండ్ రెస్టారెంట్ మెనూ రేట్లు తగ్గిస్తామని హామీ ఇచ్చారు. క్లబ్బులో నడుస్తున్న సీనియర్ గౌరవ సభ్యులు బ్రిడ్జ్, షటిల్, టెన్నిస్, క్యారమ్స్, బిలియర్స్, చెస్ మొదలగు క్రీడా ప్రాంగణాలను అధునాతనంగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు. క్లబ్బు ఇమేజ్ పెంచేందుకు స్టేట్, నేషనల్ లెవెల్ క్రీడా పోటీలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. క్లబ్బు సభ్యుల ఆరోగ్యం మెరుగుదల కోసం ప్రతి మూడు నెలలకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. క్లబ్ సభ్యులందరికీ గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం క్లబ్ ద్వారా ఏర్పాటు చేయాలని తన సంకల్పం తెలిపారు. క్లబ్ ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన తర్వాత ప్రతి సంవత్సరం విహారయాత్రలకు ప్లాన్ చేస్తానని హామీ ఇచ్చారు. క్లబ్ మెంబర్లుగా కొనసాగుతున్న పేదవారికి ఆర్థిక సహాయం చేయడానికి కూడా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పైన పేర్కొన్న హామీలను అమలు చేయాలంటే జూబ్లీ ఆఫీసర్స్ క్లబ్, ఖమ్మం ఎన్నికల్లో సెక్రటరీగా జొన్నలగడ్డ రవికుమార్ బ్యాలెట్ నెంబర్ 2, జాయింట్ సెక్రటరీగా గంగిశెట్టి వెంకటేశం బ్యాలెట్ నెంబర్ 2, ఈసీ మెంబరుగా వల్లభనేని చంద్రరావు బ్యాలెట్ నెంబర్ 1, నమ్మక మాధవరావు బ్యాలెట్ నెంబర్ 2, లింగం నరేందర్ (క్యాటరింగ్) బ్యాలెట్ నెంబర్ 4, యలమద్ది ప్రవీణ్ బ్యాలెట్ నెంబర్ 6, మాటేటి రవి బ్యాలెట్ నెంబర్ 8, బి రెడ్డి సత్య వర్ధన్ రెడ్డి బ్యాలెట్ నెంబర్ 11, దుబ్బాకుల శ్రీను బ్యాలెట్ నెంబర్ 14 లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జొన్నలగడ్డ రవికుమార్ విజ్ఞప్తి చేశారు. సీనియర్ లాయర్లు క్లబ్ మాజీ సెక్రెటరీ లు, పలువురు నాయకులు, జూబ్లీ ఆఫీసర్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పోటీలకు కేజీబీవీ ఆణిముత్యం




### ఆర్థికంగా సహాయం చేస్తేనే అంతర్జాతీయ స్థాయిలో ఆడగలను

### కబడ్డీ క్రీడాకారిణి బానోతు సునీత

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం కస్తూరీబాయి బాలికల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువు తున్న బానోతు సునీత నవంబర్ 8 నుండి 10 వరకు గోవాలో 'నేషనల్ యూత్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్' నిర్వహించిన 'నేషనల్ యూత్ గేమ్స్ ఛాంపియన్షిప్ -2025' పోటీలకు రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహించారు. 17 ఏళ్ల వయసు కేటగిరిలో కబడ్డీ పోటీల్లో 4 రాష్ట్రాలతో తలపడి రెండవ స్థానం దక్కించుకొని వెండి పథకం కైవసం చేసుకున్నారని ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం, న్యూ లక్ష్మీపురం కేజీబీవీ కళాశాల స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిరా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరా మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం, న్యూ లక్ష్మీపురం గ్రామం నంద్యా తండాకు చెందిన బానోతు సునీత తమ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతూ జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభకనబరిచి, అండర్ 17 కబడ్డీ విభాగంలో వెండి పతకం కైవసం చేసుకున్నారని అభినందించారు. ప్రస్తుతం బానోత్ సునీత అంతర్జాతీయ పోటీలకు ఎంపికైందని, ఈనెల డిసెంబర్ 29 నుండి జనవరి 5 వరకు అంతర్జాతీయ కబడ్డీ పోటీలు నేపాల్ లో జరుగుతున్నందున కబడ్డీ క్రీడాకారిణి సునీత ఆర్థిక ఇబ్బందులు వల్ల పోలేని పరిస్థితిలో ఉన్నారని, తన తండ్రి చనిపోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, ఆర్థికంగా సపోర్ట్ చేస్తే అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తానని సునీత పేర్కొన్నది. తెలంగాణ నుండి నేపాల్ వెళ్లడానికి 2 రోజులు, ఆటలు ఆడడానికి 5 రోజులు, తిరిగి రావడానికి 2 రోజులు మొత్తంగా తొమ్మిది రోజులు పడుతుందని దానికి ఖర్చు 30వేలు రూపాయలు అవుతుందని ఎవరైనా ఆర్థికంగా సహాయం చేయాలని అభ్యర్థించింది. నేషనల్ పోటీలకు ఎంపికైనందుకు నేషనల్ యూత్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు హేమంత్ పవార్, ప్రధాన కార్యదర్శి అమోల్ సతీష్, ఉపాధ్యక్షులు రాజేంద్ర మండే, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాయక్ సునీతను అభినందించారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించడమే తన లక్ష్యంగా పెట్టుకున్నానని సునీత తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల పిఈటీ పిల్లలమర్రి సునీత, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు సునీతను అభినందించారు



## నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ

### పాల్గొన్న షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**షాద్ నగర్, డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి.. మాట్లాడుతూ..అయ్యప్ప స్వామి భక్తులకు ధైర్యం.. శాంతి..నియమ నిష్ఠలు నేర్పే దేవుడని.. అయ్యప్ప మాల ధరించడం అంటే సమర్పణ.. నియమాలు పాటించడం అంటే మనసు.. మానసిక శక్తిని పెంచుకోవడం.. ఇలాంటి పవిత్ర పూజల్లో పాల్గొనడం నాకు ఆనందంగా ఉందని.. భక్తుల శ్రద్ధ.. సేవాభావం స్ఫూర్తిదాయకం.. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలందరూ ఆరోగ్యం.. ఆనందం.. అభివృద్ధి పొందాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.. అనంతరం గురుస్వామి గిరీష్ నాయర్ గురుస్వామి ఆశీస్సులు తీసుకున్నారు అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి నిసన్మానించారు ఈ కార్యక్రమంలో గురు స్వాములు లక్ష్మయ్య యాదవ్ స్వామి, హరిజివన్ స్వామి అశోక్ గౌడ్ స్వామికుమారస్వామి గౌడ్ స్వామి, బంటారం సుదర్శన్ గౌడ్ స్వామి,నర్సింమా స్వామి, నిరంజన్ స్వామి సిద్దాపూర్ శేఖర్ రెడ్డి,, వంకాయల రామ్ రెడ్డి తుమ్మల నరసింహులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 31న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ: కలెక్టర్ నిశాంత్ కుమార్



**రాయచోటి డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పథకం కింద డిసెంబర్ నెలకు సంబంధించిన పెన్షన్లను డిసెంబర్ 31వ తేదీన ఒకరోజు ముందుగానే పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని పెన్షన్ దారులందరూ డిసెంబర్ 31న తమ ఇళ్ల వద్దనే అందుబాటులో ఉండి పెన్షన్ తీసుకోవాలని ఆయన సూచించారు. పెన్షన్ కోసం సచివాలయాలకు లేదా ఇతర కార్యాలయాలకు వెళ్లవద్దని, ప్రతి లబ్ధిదారునికీ ఇంటివద్దనే పంపిణీ జరుగుతుందని స్పష్టం చేశారు.పెన్షన్ల పంపిణీ సజావుగా జరిగేలా ఎంపీడీవోలు, సచివాలయ సిబ్బంది, డిఆర్డిఏ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ప్రజా సేవలో అంకితభావంతో పనిచేయాలి

### నూతన ఎస్ఐలకు జిల్లా ఎస్పీ ధీరజ్ దిశానిర్దేశం



**రాయచోటి డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజా సేవలో అంకితభావంతో పనిచేయాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐలకు సూచించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పలువురు నూతన ఎస్ఐలు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారిని అభినందించి, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడికి సానుకూలంగా స్పందించి త్వరితగతిన న్యాయం అందేలా చూడాలని ఆదేశించారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు, సాంకేతికత వినియోగంతో నేరాల నియంత్రణ చేయాలని సూచించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగి పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచాలని తెలిపారు.

## ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లాలో ఆప్షన్ 3 కింద నిర్మాణంలో ఉన్న 10 వేల 34 ఇళ్ళకి గాను పెండింగ్ లో ఉన్న 6 వేల ఇళ్ల నిర్మాణాలు ఉగాది నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆప్షన్ 3 కాంట్రాక్టర్ లను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఆప్షన్ 3 కింద జరుగుతున్న హౌసింగ్ నిర్మాణాల పురోగతి పై కలెక్టర్ కాంట్రాక్టర్ లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆప్షన్ 3 కింద నిర్మాణం జరుగుతున్న 10 వేల 34 ఇళ్ళకి గాను ఇప్పటివరకు 4 వేల 794 ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయన్నారు.ఆప్షన్3 కింద కాంట్రాక్టర్ లు నిర్మించిన ఇళ్లలో 2 వేల 522 ఇళ్లలో నిర్మాణ లోపాలను గుర్తించడం జరిగిందన్నారు.ఇప్పటివరకు 868 ఇళ్ల నిర్మాణాల లోపాలను సరిచేయడం జరిగిందని, మిగిలిన వాటిని వారం లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆప్షన్ 3 కాంట్రాక్టర్ లను ఆదేశించారు.ఈ సమావేశమునకు హాజరు కాని ఆప్షన్ 3 కాంట్రాక్టర్ లు సోమవారం రోజున జరిగే సమావేశమునకు హాజరు కావాలని లేని యెడల చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ ఉగాది నాటికి పూర్తి చేయవలసిన ఇళ్ల నిర్మాణాలు ఫిబ్రవరి 10 వ తేది నాటికి పూర్తి చేయాలన్నారు.హౌసింగ్ కి సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే కలెక్టర్ దృష్టికి , తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఆప్షన్ 3 కాంట్రాక్టర్ లు తమకు ఎన్ఆర్ఈజీఎస్ కి సంబంధించిన పెండింగ్ బిల్లులు త్వరగా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారిని కోరారు.అందుకు తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ పిడి చిరంజీవి, ఆప్షన్ 3 కాంట్రాక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

### కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్



**పత్తికొండ,డిసెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి,అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.



# స్టన్నింగ్ లుక్ లో మృణాల్..

టాలీవుడ్, బాలీవుడ్ లో హీరోయిన్ గా అతి తక్కువ సమయంలోనే స్టార్డం సంపాదించుకున్న వారిలో హీరోయిన్ మృణాల్ ఠాకూర్ కూడా ఒకరు. అందం, అభినయంతో పాటు అదిరిపోయే ఫిట్నెస్ ని మెయింటైన్ చేస్తూ ఉంటుంది. 2013లో మొదటిసారి హిందీ సీరియల్ ద్వారా కెరీర్ ను ఆరంభించిన ఈమె.. ఆ తర్వాత 2014లో హలో నందన్ అనే మరాఠీ చిత్రం ద్వారా హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. అలా హిందీ , మరాఠీ అంటూ ఎన్నో చిత్రాలలో నటించినా కూడా పెద్దగా క్రేజ్ రాలేదు. కానీ ఎప్పుడైతే తెలుగులో సీతారామం అనే చిత్రంలో నటించిందో.. అప్పుడే ఊహించని క్రేజ్ లభించింది. హను రాఘవపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో మలయాళ స్టార్ హీరో మమ్ముట్టి వారసుడు ప్రముఖ హీరో దుల్కర్ సల్మాన్ నేరుగా తెలుగులో నటించిన చిత్రం ఇది. ఇటు ఇద్దరికీ కూడా ఈ సినిమా మంచి విజయాన్ని అందించింది. ఈ సినిమా తర్వాత హాయ్ నాన్న, ది ఫ్యామిలీ స్టార్ వంటి సినిమాలలో నటించింది ఈ ముద్దుగుమ్మ. అయితే ది ఫ్యామిలీ స్టార్ డిజాస్టర్ కావడంతో అవకాశాలు తలుపు తట్టలేదు. కానీ ఇప్పుడు అడవి శేష్ హీరోగా నటిస్తున్న డెకాయిట్ సినిమాలో హీరోయిన్ గా అవకాశం అందుకుంది. ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇదిలా ఉండగా మరోవైపు నిరంతరం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ పలు గ్లామర్ ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. కొన్నిసార్లు తన అందాలతో బ్లాస్ట్ చేయడమే కాకుండా మరికొన్నిసార్లు ఆశ్చర్యపరిచేలా ఫోటోలను షేర్ చేస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ లైఫ్ స్టైల్ ఇండియా కవర్ పేజ్ కోసం ఫోటోలకు ఫోజులిచ్చింది ఆ ఫోటోలను తాజాగా తన ఇన్స్టాగ్రామ్ లేదు కదా పంచుకుంది. ఈ ఫోటోలలో మృణాల్ ఠాకూర్ చాలా స్టైలిష్ లుక్కులో కనిపించడమే కాకుండా తన డ్రెస్సింగ్ స్టైల్ తో కూడా అందరినీ ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఫుల్ స్లీవ్ బ్లాక్ కలర్ టీషర్ట్ ధరించిన ఈమె.. దీనికి కాంబినేషన్లో గ్రీన్ అండ్ వైట్ బ్లాక్ చెక్స్ తో డిజైన్ చేసిన షార్ట్ ధరించింది. బ్లాక్ కలర్ చైర్ వద్ద స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. అలా స్టన్నింగ్ లుక్ లో కనిపించిన ఈ ముద్దుగుమ్మ తన అందాలతో మరోసారి అభిమానులను మెస్మరైజ్ చేసింది.మృణాల్ ప్రస్తుత సినిమాల విషయానికి వస్తే.. అడవి శేషుతో డెకాయిట్ చిత్రంలో , కార్తీ నటిస్తున్న సన్నాఫ్ సర్దార్ 2 , అల్లు అర్జున్ 22వ చిత్రంలో కూడా నటిస్తోంది. వీటితోపాటు మరో రెండు , మూడు హిందీ చిత్రాలలో కూడా నటిస్తోంది మృణాల్ ఠాకూర్. ఏది ఏమైనా ఈమధ్య భాషతో సంబంధం లేకుండా వరుస సినిమాలలో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటూనే ఇంకొక వైపు సోషల్ మీడియాలో గ్లామర్ ఫోటోలతో ఫాలోవర్స్ ను పెంచుకుంటుంది ఈ ముద్దుగుమ్మ.

## పన్వేల్ ఫామ్‌హౌస్‌లో

# సల్మాన్ ఖాన్ 60వ బర్త్‌డే..

### హాజరైన ధోనీ, బాలీవుడ్ సెలబ్రిటీలు



బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ 60వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా తన పన్వేల్ ఫామ్‌హౌస్‌లో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకకు సినీ, క్రీడా రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై సందడి చేశారు.సల్మాన్ తల్లిదండ్రులు సలీం ఖాన్, సల్మా ఖాన్ వేడుక ప్రాంగణం వద్ద కనిపించారు. సోదరులు అర్బాజ్ ఖాన్ తన భార్య షురా ఖాన్, వారి నవజాత శిశువుతో కలిసి హాజరు కాగా, సోహైల్ ఖాన్ కూడా పాల్గొన్నారు. సోదరీమణులు అర్పితా ఖాన్ శర్మ, అల్విరా ఖాన్ అగ్నిహోత్రి తమ కుటుంబాలతో కలిసి ఈ వేడుకలో పాలుపంచుకున్నారు.ఈ పార్టీకి నటులు సంజయ్ దత్, ఆదిత్య రాయ్ కపూర్, క్రికెటర్ ఎంఎస్ ధోనీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరితో పాటు రితేశ్ దేశ్‌ముఖ్ తన భార్య జెనీలియా, కుమారులతో విచ్చేశారు. అలాగే సంగీతా బిజ్లానీ, మహేశ్ మంజ్రేకర్, హుమా ఖురేషి, మికా సింగ్, మనీశ్ పాల్ వంటి పలువురు ప్రముఖులు సల్మాన్ పుట్టినరోజు వేడుకలకు హాజరయ్యారు.
ఇక, సినిమాల విషయానికొస్తే.. సల్మాన్ ఖాన్ ప్రస్తుతం అపూర్వ లఖియా దర్శకత్వంలో "బ్యాటిల్ ఆఫ్ గల్వాన్" అనే చిత్రంలో నటిస్తున్నారు. 2020లో గల్వాన్ లోయలో భారత, చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణల నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ ఘర్షణలో 20 మంది భారత సైనికులు వీరమరణం పొందిన విషయం తెలిసిందే.

# 'దండోరా' ఎంతో ఆకట్టుకుందన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



శివాజీ, నవదీప్, నందు, బింధు మాధవి కీలక పాత్రల్లో నటించిన సినిమా 'దండోరా' ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలకు ముందే, సామాజిక అంశాలపై ఆధారపడిన కథతో ఆసక్తిని రేపిన ఈ సినిమా... విడుదలైన తర్వాత కూడా అదే స్థాయిలో పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ముఖ్యంగా గ్రామీణ నేపథ్యం, సహజమైన పాత్రలు, భావోద్వేగాలను తాకే కథనం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నాయి.థియేటర్లలో స్పందన పెరుగుతున్న కొద్దీ, రోజురోజుకూ ఈ సినిమా ప్రదర్శితమవుతున్న స్క్రీన్ల సంఖ్య కూడా పెరుగుతోంది. మొదటి షో నుంచే మంచి వసూళ్లు రాబడుతూ దూసుకెళుతోంది.ఇదిలా ఉండగా, తాజాగా తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ చిత్రాన్ని వీక్షించారు. సినిమా చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. తెలంగాణ మట్టిలో పుట్టిన కథగా 'దండోరా' తనను ఎంతో ఆకట్టుకుందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ జీవనశైలిని, ఇక్కడి మనుషుల మధ్య ఉన్న సూక్ష్మమైన సంబంధాలను చాలా సహజంగా చూపించారని ప్రశంసించారు. మన చుట్టూ జరుగుతున్నా, చాలాసార్లు పట్టించుకోని ఒక సామాజిక సమస్యను ఈ సినిమా సున్నితంగా ప్రశ్నిస్తుందని, ప్రేక్షకులను ఆలోచించేలా చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. వినోదంతో పాటు విలువైన సందేశాన్ని అందించడంలో 'దండోరా' పూర్తిగా విజయవంతమైందని అన్నారు. 'బలగం' సినిమా తర్వాత అదే స్థాయిలో హృదయాన్ని తాకిన చిత్రంగా 'దండోరా'ను కోమటిరెడ్డి అభివర్ణించారు. ఈ సినిమా ద్వారా తెలంగాణ సంస్కృతి, భావోద్వేగాలు మరోసారి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాయని పేర్కొన్నారు. మంచి సందేశంతో కూడిన సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన 'దండోరా' టీమ్‌కు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# చిరు-వెంకీల మాస్ జాతర..

### 'మన శంకరవరప్రసాద్ గారు' సాంగ్ ప్రోమో విడుదల

సంక్రాంతి బరిలో నిలవనున్న మెగాస్టార్ చిరంజీవి కొత్త చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' నుంచి ఓ అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలోని 'ఆర్ యూ రెడీ' అనే మాస్ సాంగ్ ప్రోమోను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ పాటలో చిరంజీవి, విక్టరీ వెంకటేశ్ కలిసి స్టెప్పులేయడంతో అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.ఈ ప్రోమోలో మెగాస్టార్ తనదైన గ్రేస్‌తో అదరగొడితే, వెంకటేశ్ తన మార్క్ స్టైల్‌తో ఆకట్టుకున్నారు. ఇద్దరు అగ్ర తారలను ఒకే ఫ్రేమ్‌లో చూసి ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. విడుదలైన కొద్దిసేపటికే ఈ సాంగ్ ప్రోమో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఈ చిత్రంలో వెంకీ ఓ కీలకమైన అతిథి పాత్రలో నటిస్తుండటంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి.అనిల్ రావిపూడి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12 విడుదల కానుంది. ప్రేక్షకులు, అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ పూర్తి పాటను డిసెంబర్ 30న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది.



# 5 కోట్లు దాటేసిన 'శంబాల'.. బాక్సాఫీస్ దగ్గర ఆది జోరు!

యంగ్ హీరో ఆది సాయికుమార్ చాలా కాలం తర్వాత బాక్సాఫీస్ దగ్గర స్ట్రాంగ్ గా నిలబడ్డాడు. రొటీన్ మాస్ మసాలా కథలకు దూరంగా, 'శంబాల' అనే మిస్టిక్ థ్రిల్లర్ తో వచ్చి ప్రేక్షకుల మనసు గెలుచుకున్నాడు. డిసెంబర్ 25న విడుదలైన ఈ సినిమాకు తొలి షో నుంచే పాజిటివ్ టాక్ వచ్చింది. విభిన్నమైన కథాంశం, ఉల్క పడటం అనే కొత్త పాయింట్ ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యింది. దీంతో థియేటర్ల దగ్గర సందడి కనిపిస్తోంది. సాధారణంగా చిన్న సినిమాలకు మౌత్ టాక్ చాలా ముఖ్యం. 'శంబాల' విషయంలో అదే మ్యాజిక్ జరుగుతోంది. సినిమా బాగుందనే మాట ఒకరి నుంచి ఒకరికి పాకడంతో, రెండవ రోజు బుకింగ్స్ బాగా పెరిగాయి. కేవలం థ్రిల్లర్ ఎలిమెంట్స్ మాత్రమే కాకుండా, కథలో ఉన్న ఎమోషన్ కూడా వర్కవుట్ అవ్వడంతో ఫ్యామిలీ ఆడియెన్స్ కూడా ఆసక్తి చూపిస్తున్నారు. %ూశ్రీంశీ =ఖుం% - సూర్యతో వెంకీ రిస్క్ తీసుకోవడం లేదుగా? సినిమాలో ఆది సాయికుమార్ నటన చాలా సెటిల్డ్ గా ఉండటం, మేకింగ్ క్వాలిటీ రిచ్ గా ఉండటం సినిమాకు ప్లస్ అయ్యింది. దర్శకుడు యుగంధర్ ముని ఎంచుకున్న పాయింట్, దాన్ని తెరపై ఆవిష్కరించిన విధానం ప్రేక్షకులను ఎంగేజ్ చేస్తోంది. ముఖ్యంగా క్లైమాక్స్ ఎపిసోడ్స్, సాయికుమార్ వాయిస్ ఓవర్ సినిమా స్థాయిని పెంచాయని ఆడియెన్స్ అంటున్నారు. అందుకే ఎలాంటి భారీ ప్రచార ఆర్భాటాలు లేకపోయినా జనం థియేటర్లకు వస్తున్నారు. బాక్సాఫీస్ నంబర్స్ విషయానికి వస్తే, ఆది కెరీర్ లోనే బెస్ట్ ఫిగర్స్ నమోదవుతున్నాయి. సినిమా సక్సెస్ ను సెలబ్రేట్ చేస్తూ చిత్ర బృందం లేటెస్ట్ గా ఒక పోస్టర్ ను రిలీజ్ చేసింది.






# చరణ్ తో రుక్మిణి..?

కన్నడ భామ రుక్మిణి వసంత్ ఇప్పుడు అన్ని భాషల్లో హాట్ ఫేవరేట్ హీరోయిన్ అయ్యింది. సప్త సాగరాలు దాటి సినిమాతో ఆమె పాపులర్ అవగా తెలుగులో నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమా చేసింది. ఐతే ఆ సినిమా ఎలా వచ్చిందో అలానే వెళ్లింది. ఇక రీసెంట్ గా కాంతారా చాప్టర్ 1 తో సూపర్ హిట్ అందుకున్న అమ్మడు నెక్స్ట్ ఎన్టీఆర్ డ్రాగన్ లో ఛాన్స్ పట్టేసింది. తారక్ తో సినిమా పడితే అమ్మడికి స్టార్ స్టేటస్ వచ్చినట్టే లెక్క. ఈ క్రమంలో తెలుగులో రుక్మిణికి ఫుల్ డిమాండ్ ఏర్పడింది. రుక్మిణి కూడా తెలుగులో వస్తున్న ఆఫర్లకు సూపర్ హ్యాపీగా ఉంది.ఎన్టీఆర్ సినిమా పూర్తి కాకముందే రుక్మిణికి ఉన్న ఫాలోయింగ్ చూసి స్టార్ ఛాన్స్ లు వస్తున్నాయి. ఈ క్రమంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన నెక్స్ట్ సినిమాలో రుక్మిణితో రొమాన్స్ చేయబోతున్నాడట. పెద్ది తో మార్చి ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయ్యాడు చరణ్. ఈ సినిమా తర్వాత సుకుమార్ తో ఒక సినిమా ప్లానింగ్ ఉంది. రంగస్థలం తో ఈ కాంబో సూపర్ హిట్ సెన్సేషన్ అనిపించుకోగా మరోసారి ఇద్దరు కలిసి సినిమా చేస్తున్నారు.సుకుమార్, చరణ్ సినిమాలో హీరోయిన్ గా రుక్మిణి వసంత్ ని ఫిక్స్ చేస్తున్నట్టు తెలుస్తుంది. మొన్నటిదాకా రష్మిక వెంట పడిన టాలీవుడ్ మేకర్స్ ఇప్పుడు రుక్మిణి వసంత్ తో సినిమాకు రెడీ అనేస్తున్నారు. అమ్మడు కూడా తన లుక్స్ తో ఆకట్టుకుంటుంది. కాంతార 1 తో రుక్మిణి సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఆ సినిమా తర్వాత సౌత్ లోనే కాదు నేషనల్ వైడ్ గా ఎక్కువగా సెర్చ్ చేసే హీరోయిన్ గా సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంది రుక్మిణి.సో ఆ పాపులారిటీని క్యాష్ చేసుకోవాలనే ప్లానింగ్ తోనే మన మేకర్స్ అమ్మడికి వరుస ఛాన్స్ లు ఇస్తున్నారు. తెలుగులో ఎన్ టీ ఆర్ సినిమా వెంటనే చరణ్ సినిమా పడటంతో రుక్మిణికి నిజంగానే టాప్ రేంజ్ క్రేజ్ వచ్చేలా ఉంది.